సూర్య

3rd ANNIVERSARY CELEBRATIONS

జాతీయ తెలుగు దినపత్రిక


తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | గురువారం 10 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 252 / పేజీలు : 8 / వెల : రూ.5/-





## బ్యాంక్‌లో భారీ మోసం..




### రసాయనశాస్త్రంలో ముగ్గురికి

# నోబెల్

**రసాయన శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు 2024 ఏడాది ముగ్గురికి నోబెల్ బహుమతి లభించింది.**

**స్టాక్‌హోం:** రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు జరిపిన ముగ్గురు శాస్త్రవేత్తలకు ఈ ఏడాది నోబెల్ బహుమతి లభించింది. ప్రొటీన్ల డిజైన్లకు సంబంధించిన పరిశోధనలకుగానూ శాస్త్రవేత్తలు డేవిడ్ బెకర్, డెమిస్ హసబిస్, జాన్ ఎం.జంపర్‌ను ఈ ఏడాది నోబెల్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది. కంప్యుటేషనల్ ప్రొటీన్ డిజైన్‌కుగానూ బెకర్, ప్రొటీన్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్‌కు గానూ డెమిస్, జంపర్ ఈ పురస్కారాన్ని అందుకోనున్నారు. వైద్యవిభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం అక్టోబర్ 14వరకు కొనసాగనుంది. సోమవారం వైద్యశాస్త్రంలో విజేతలను ప్రకటించగా.. నిన్న భౌతికశాస్త్రంలో నోబెల్ అవార్డులను ప్రకటించారు. ఈరోజు రసాయనశాస్త్రంలో నోబెల్‌కు పురస్కారానికి ఎంపికైన వారి జాబితా వెలువడింది. గురువారం సాహిత్యం విభాగానికి సంబంధించి ప్రకటన ఉంటుంది. శుక్రవారం రోజున నోబెల్ శాంతి బహుమతి, అక్టోబర్ 14న అర్థశాస్త్రంలో నోబెల్ గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త,

..2వ పేజీలో


# జమిలి ఎన్నికలకు..

# జైకొడదాం..

## సీఎం చంద్రబాబు

- జమిలి ఎన్నికలకు దేశమంతా సంపూర్ణ మద్దతు తెలపాలి
- దేశంలో సుస్థిర పాలన ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుంది
- రాష్ట్రానికి అతిపెద్ద అరిష్టం జగన్ అని దుయ్యబట్టారు
- విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టిపరిస్థితుల్లో ప్రైవేటుపరంకాకుండా అడ్డుకుంటాం
- ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది
- పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది
- అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టిసారించవచ్చు
- ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతోంది. యువత.. మన దేశానికి గొప్ప బలం
- విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎలా ధ్వంసమైందో గత ఐదేళ్లలో చూశాం
- సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు..
- భాజపా అగ్రనాయకత్వం పనిచేసే విధానం వల్ల హరియాణాలో గెలిచారు
- హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచికం
- మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ఆదరిస్తారు..
- మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2 లో



**విజయవాడ :** జమిలి ఎన్నికలకు దేశమంతా సంపూర్ణ మద్దతు తెలపాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో సుస్థిర పాలన ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. రాష్ట్రానికి అతిపెద్ద అరిష్టం జగన్ అని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటుపరం కాకుండా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. "ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు రావడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతుంది. పార్లమెంటు, అసెంబ్లీ, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే బాగుంటుంది. అన్నింటికీ ఒకేసారి ఎన్నికలు జరిగితే అభివృద్ధిపై దృష్టిసారించవచ్చు. ఇతర దేశాల్లో వృద్ధుల సమస్య పెరుగుతోంది. యువత.. మన దేశానికి గొప్ప బలం. విధ్వంసకర పాలన వల్ల రాష్ట్రం ఎలా ధ్వంసమైందో గత ఐదేళ్లలో చూశాం. సుపరిపాలన వల్ల వచ్చే లాభాలను ప్రజలు చూశారు గనకే హరియాణాలో మూడోసారి భాజపా అధికారంలోకి



## 2028 డిసెంబర్ వరకు

# ఉచిత బియ్యం..

- కేంద్ర కేబినెట్ నిర్ణయం
- వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది
- పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణం

**దిల్లీ:** దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతో పాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. పీఎంజీకేఏవైతోపాటు పలు కీలక నిర్ణయాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ. 4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది.

# ఏజెన్సీపై కార్పొరేట్ సంస్థల కన్ను..!

- అమాయక ప్రజలే వారి ప్రధాన ఆకర్షణ మంత్రం..!
- దసరా సందడి లేక వెలవెలబోతున్న చిరు వస్త్ర దుకాణాలు
- ఆ మాల్ రాకతో కొందరికి సంతోషం.. మరికొందరికి నిరుత్సాహం..!
- ఉల్లంఘన భవంతిలో ఎన్నెన్నో లోపాలు..
- పెద్దన్నల అండ దండా వారికే.. వైట్ కలర్ వర్తకుల తీరు చిరు వస్త్ర వ్యాపారులకు వెన్నుపోటు...!
- కార్పొరేట్ సంస్థలకు గ్రీన్ కార్పెట్..!
- వివిధ బ్రాంచ్ లలో మిగిలి పోయిన వస్త్రాలతో ఏజెన్సీలో గ్రాండ్ గా ఓపెన్
- అయ్యోమయంలో చిరు వస్త్ర వ్యాపారులు..!





**మణుగూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ పారిశ్రామికంగా దినదిన అభివృద్ధి చెందుతుంది. నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న మణుగూరు పట్టణం ఏజెన్సీ ప్రాంతంపై కార్పొరేట్ సంస్థల కన్ను పడింది. కార్పొరేట్ మాల్ పండుగల సీజన్ లో ఆఫర్లతో ఫంక్షన్ హాల్ అద్దెకు తీసుకొని సీజన్ పూర్తి అయ్యే వరకు బ్రాడెడ్ వస్త్రాలు అంటూ సేల్ చేసి గట్టిగానే డబ్బులు దండుకునే వారు. రుచి మరిగిన కార్పొరేట్ సంస్థ అనతికాలంలోనే కొట్లాది రూపాయలు సంపాదించుకోవచ్చు, అనే ఆలోచనతో తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించాలనే ప్రయత్నంలో భాగంగా.. ఆ కార్పొరేట్ సంస్థ తమ బ్రాంచ్ లలో మిగిలిపోయిన పాత సరుకును తీసుకువచ్చి బ్రాండెడ్, నాణ్యమైన వస్త్రాలు, సరసమైన ధరలకే లభిస్తాయని వస్త్ర సముదాయాన్ని ఏజెన్సీ ప్రాంతమైన మణుగూరులో నెలకొల్పారాని పలువురు ఆరోపిస్తున్నారు.

**ఉల్లంఘన భవంతిలో ఎన్నెన్నో లోపాలు:-** ఏజెన్సీ ప్రాంత ప్రజల సొమ్ము కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు ఆ సంస్థ కు కావాల్సిన భవంతి కోసం ఓ అక్రమార్కుడు 1/70 చట్టాలకు తూట్లు పొడుస్తూ.. అధికార అంగబలంతో తన అధికార దర్పణాన్ని, ప్రదర్శించి అధికారులనే పావులుగా మార్చేసుకొని అతి తక్కువ కాలంలో నిర్మించిన జి ప్లస్ 3 భవంతిలో ఎన్నెన్నో లోపాలు అనేక ఉల్లంఘనలు ఉన్నాయని సర్వత్రా ఆరోపణలు ఎదుర్కొంటున్నాయి. అయిన ఇవేమి పట్టించుకోకుండా.. పట్టణానికి చెందిన వైట్ కాలర్ పెద్దన్నలతో జత కట్టి వారి అండ'దండ'లు, ప్రజా ప్రతినిధులు ఆశీర్వాదాలు, అధికార పార్టీ నాయకుల ఆశీస్సులతో గుట్టుపు సవారికి పునాదులు వేసి ఏజెన్సీ చట్టాల నిబంధనలను పాతరేస్తున్నారు. ప్రశ్నించి, ప్రశ్నించాల్సిన గొంతుకలను కూడా తన నోట్ల కట్లతో గొంతు నొక్కారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.


**దసరా పండుగ నేపథ్యంలో వెలవెలబోతున్న చిరు వస్త్ర దుకాణాలు:-** మణుగూరు పట్టణంలో ఏదైనా పండుగ వచ్చిందంటే వస్త్ర దుకాణాలు రద్దీతో కళకళలాడుతూ ఉండేవి. అలాంటిది నేడు దసరా పండుగ నేపథ్యంలో కష్టమర్లతో కళకళలాడాల్సిన పట్టణానికి చెందిన చిరు వస్త్ర దుకాణాల్లో గిరాకీ లేక వెలబోతున్నాయి. అన్ని దారులు అటువైపే అన్నట్లుగా పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు ఆ కార్పొరేట్ వస్త్ర మాల్ కే భారీగా క్యూ కడుతున్నారు. దీనితో ఆ మాల్ కు మహిళలు, యువత క్యూ కడుతుండడంతో రద్దీ నెలకొంది. కానీ చిరు వస్త్ర దుకాణాలల్లో ఏ ఒక్క వినియోగదారులు వెళ్లకపోవడంతో కష్టమర్ల ఆదరణ లేక దుకాణాలు వెలవెలబోతున్నాయి.

**భారీగా ట్రాఫిక్ జామ్:-** సుదూర ప్రాంత

..2వ పేజీలో

# తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..

**(మొదటిపేజి తరువాయి)** ఐదేళ్లు ఇబ్బందులు పడిన వారి బాధలు తనకు తెలుసునన్నారు. తప్పు చేసిన ఏ ఒక్కరూ తప్పించుకోలేరనీ.. సరైన సమయంలో చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.



**చాలా మంది అధికారులతో తప్పులు చేయించారు...** "రాష్ట్రంలో అధికారుల సంఖ్య తక్కువగా ఉంది. వైకాపా ప్రభుత్వం చాలా మంది అధికారులతో తప్పులు చేయించింది. అందరినీ పక్కనపెడితే ప్రభుత్వం నడిచే పరిస్థితి లేదు. రాష్ట్రానికి ఐఏఎస్, ఐపీఎస్ క్యాడర్ అధికారులు కూడా తక్కువే. వాణిజ్య పన్నులకు ఇంతవరకు కమిషనర్‌ని ఇవ్వలేకపోయాను. 2-3పోస్టులు ఒకరితోనే పనిచేయిస్తున్నాం. ఒక ఉన్నతాధికారిని ఇంటికి పంపించటంతో పాటు ముగ్గురు ఐపీఎస్‌లపై కేసులు నమోదు చేసిన ప్రభుత్వం గతంలో ఉందా? అంచనాలు ఎక్కువగా ఉన్నందువల్ల కొంత నిరాశ కనిపిస్తుండవచ్చు. హైదరాబాద్ - విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే అవసరమే. బెంగుళూరు - చెన్నై వల్ల ఏర్పాటు చేస్తున్న ఈ తరహా హైవేల వల్ల ప్రయాణ సమయం తగ్గుతుంది. విజయవాడ-హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ హైవే బందరు పోర్టుకు అనుసంధానిస్తాం. దీనివల్ల హైదరాబాద్‌లోనూ డ్రై పోర్టు వస్తుంది. ఏపీలో ఎక్కువ శాతం రైలు కనెక్టివిటీ నాలుగు లైన్లు ఏర్పాటు కానుంది. విజయవాడ తూర్పు బైపాస్ గన్నవరం విమానాశ్రయం దగ్గర కలుస్తుంది.

## జమిలి ఎన్నికలకు జైకొడదాం..

**(మొదటిపేజి తరువాయి)** వచ్చింది. భాజపా అగ్రనాయకత్వం పనిచేసే విధానం వల్ల హరియాణాలో గెలిచారు" అన్నారు. హరియాణాలో భాజపా హ్యాట్రిక్ విజయం ఎన్డీయేకు శుభసూచికమని చంద్రబాబు అన్నారు. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచిన ప్రజలు.. సుస్థిరత, అభివృద్ధికే ఓటేశారన్నారు. అటు జమ్మూకశ్మీర్‌లోనూ బలమైన పార్టీగా భాజపా ఎదిగిందన్నారు. భాజపాకు ఓట్ల శాతం బాగా పెరిగిందని చెప్పారు. మంచి పనులు చేసే ప్రభుత్వాలను ప్రజలు ఆదరిస్తారని చెప్పారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లోనూ ఎన్డీయేకు మంచి ఫలితాలు వస్తాయని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**(మొదటిపేజి తరువాయి)** ఇంజినీర్, వ్యాపారవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న సంగతి తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ఏటా ప్రదానం చేస్తున్నారు. అవార్డు గ్రహీతలకు 11లక్షల స్వీడిష్ క్రోనర్ (10లక్షల డాలర్లు) నగదు అందుతుంది. డిసెంబర్ 10న నిర్వహించే కార్యక్రమంలో గ్రహీతలకు అవార్డులను అందజేస్తారు.

## ప్రేమా.? తెగింపా.?

**తెర వెనుక నిజాలు.!**

**దువ్వాడ శ్రీను - మాధురి ప్రేమాయణం.**

మీకు దువ్వాడ శ్రీను, మాధురి జంట గుర్తున్నారా! of course మర్చిపోయే కపుల్ కాదనుకోండి. ఆ కొత్త జంట వాళ్ల అనుబంధంపై అనేక అంశాలు టీవీ9తో పంచుకున్నారు. ఇంతకీ దువ్వాడ శ్రీను, మాధురి బంధం చట్టబద్ధమా? కాదా? సమాజానికి వాళ్లిద్దరూ ఏం మెసేజ్ ఇస్తున్నారు.? మాధురి ఎంట్రీతో దువ్వాడ శ్రీనివాస్ జీవితంలో కోల్పోయింది ఏంటి? మాధురి వల్ల ఆయనకు జరిగిన నష్టమెంత?



మీకు దువ్వాడ శ్రీను, మాధురి జంట గుర్తున్నారా! హాఫ్ కోర్స్ మర్చిపోయే కపుల్ కాదనుకోండి. ఆ కొత్త జంట వాళ్ల అనుబంధంపై అనేక అంశాలు టీవీ9తో పంచుకున్నారు. ఇంతకీ దువ్వాడ శ్రీను, మాధురి బంధం చట్టబద్ధమా? కాదా? సమాజానికి వాళ్లిద్దరూ ఏం మెసేజ్ ఇస్తున్నారు.? మాధురి ఎంట్రీతో దువ్వాడ శ్రీనివాస్ జీవితంలో కోల్పోయింది ఏంటి? మాధురి వల్ల ఆయనకు జరిగిన నష్టమెంత? 50ఏళ్ల వయసులో భార్యను వదిలేసి మరో మహిళతో ఉండాలనే ఆలోచన రావడానికి కారణం ఏంటి? అనే దానిపై దువ్వాడ శ్రీను సమాధానం రాబట్టింది.? దువ్వాడ శ్రీను, మాధురి బంధం తప్పా.. రైటా? తప్పని తెలిసే చేశారా.. లేక చేశాక తప్పని తెలుసుకున్నారా.?

## నెరవేరనున్న దశాబ్దాల నాటి కల

ప్రకాశం జిల్లాలో కొత్త రైలు మార్గం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. నడికుడి నుంచి దర్శి, పొదిలి, కనిగిరి మీదుగా శ్రీకాళహస్తి వరకు సాగుతున్న కొత్త రైల్వే నిర్మాణ పనులు ప్రస్తుతం పొదిలి వరకు పూర్తయ్యాయి. పొదిలిలో నూతన రైల్వే ట్రాక్ నిర్మించి ట్రయల్



రన్‌లో భాగంగా లోకోపైలెట్ రైలును నడపడంతో పొదిలి ప్రాంతవాసులు రైలును చూసేందుకు ఆసక్తి చూపించారు. ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కల త్వరలోనే నెరవేరబోతోందని సంతోషం వ్యక్తం చేస్తునర్నారు. నడికుడి నుంచి దర్శి, పొదిలి, కనిగిరి మీదుగా జరిగే ఈ రైల్వే ప్రాజెక్ట్ పనులకు సంబంధించి బ్రిడ్జ్, రైల్వేస్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యే దశకు చేరుకున్నాయి. మొదటి దశలో దర్శి వరకు, రెండో దశలో పొదిలి వరకు ట్రాక్ పనులు పూర్తయ్యాయి. మూడో దశలో పొదిలి నుంచి కనిగిరి వరకు పనులు జరుగుతున్నాయి. పొదిలి మండలంలోని రాజుపాలెం, బుచ్చనపాలెం, దాసర్లపల్లి, కాటూరివారిపాలెం మీదుగా పనులు పూర్తయ్యాయి. పొదిలి సమీపంలోని రాజుపాలెం సమీపంలో రైల్వే స్టేషన్ నిర్మిస్తున్నారు. రైల్వేస్టేషన్‌కు సంబంధించి ఫ్లాట్‌ఫాంలు, భవనాల నిర్మాణం కొనసాగుతున్నాయి. మరో ఏడాదిన్నరలో ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. నడికుడి నుంచి శ్రీకాళహస్తి వరకు కొత్త రైల్వే నిర్మాణం పనులు చేపట్టి ఇప్పటికి పదేళ్ళు దాటుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఈ ప్రాజెక్టు కూడా ఉంది. రైలు పట్టాల నిర్మాణం కోసం సేకరించిన భూములకు గాను చెల్లించాల్సిన పరిహారం విషయంలో కొంతమంది రైతులు కోర్టుకు వెళ్లడంతో పనుల్లో జాప్యం నెలకొంది. కోర్టుకు వెళ్ళిన రైతుల భూములను వదిలేసి మిగిలిన పనులు పూర్తి చేస్తున్నారు. రైతులతో కూడా మాట్లాడి పరిహారం సమస్యను కూడా పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. నడికుడి నుంచి దర్శి వరకు రైల్వే పనులు పూర్తి కావడంతో ప్రస్తుతం నడికుడి నుంచి దర్శి వరకు రోజుకు రెండు రైళ్ళను నడుపుతున్నారు. ఏడు నెలలుగా రాకపోకలు సాగుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా శావల్యాపురం నుంచి ప్రకాశం జిల్లాలోని గుండ్లకమ్మ, కురిచేడు మీదుగా దర్శి వరకు రైల్వే లైను నిర్మాణం పూర్తయింది. ప్రస్తుతం నడికుడి నుంచి దర్శి వరకు నడుపుతున్న రైళ్ళను పొదిలి వరకు కొనసాగించేలా అన్ని నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. దీంతో పొదిలి వాసులు తెగ సంబరపడిపోతున్నారు.

# ఆ పరిస్థితిని మీరే మార్చాలి

**(మొదటిపేజి తరువాయి)** హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. "తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా?" అని ప్రశ్నించారు.

**ఎందుకలా జరుగుతోందో ఆలోచించండి..** "ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బడ్జెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం.

**65 రోజుల్లోనే డీఎస్సీ ప్రక్రియ పూర్తిచేశాం..** "ప్రత్యేక



తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక ప్రక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక ప్రక్రియ పూర్తి చేశాం.

**పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కవితకు ఎమ్మెల్సీ పదవి..** రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని ప్రతిపక్షాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల మేలు కోసం విశ్రాంతి తీసుకోకుండా శ్రమిస్తున్నాం. బాధ్యత కలిగిన ప్రతిపక్షంగా సలహాలు, సూచనలు ఇవ్వాలి. తెలంగాణ సమాజంపై బీఆర్ఎస్‌కు ఎందుకంత కోపం? ఏడు లోక్‌సభ స్థానాల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు పోయాయి. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు మాకు అధికారం ఇచ్చారు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆర్ఎస్ అంటోంది.. ఇది న్యాయమా? బీఆర్ఎస్‌కు అధికారం రాదు.. తెలంగాణ ప్రజలు ఇవ్వరు?

**ఒలింపిక్స్‌లో పతకాలు రావడంలేదెందుకు?..** విద్యార్థులకు సాంకేతిక శిక్షణ ఇచ్చి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందిస్తాం. రాష్ట్రంలో ఏటా 1.10లక్షల మంది విద్యార్థులు ఇంజినీరింగ్ పట్టాలు పొందుతున్నారు. నైపుణ్యాలు పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని ప్రారభించాం. స్కిల్ వర్సిటీ ద్వారా సాంకేతిక నైపుణ్యం అందిస్తున్నాం. ఒలింపిక్స్ వేదికల్లో దేశం పరిస్థితి ఏంటో చూశాం. నాలుగు కోట్లు జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు బంగారు పతకాలు రావాలి" అని పిలుపునిచ్చారు.


## ఏజెన్సీపై కార్పొరేట్ సంస్థల కన్ను..!

**(మొదటిపేజి తరువాయి)** ప్రజలు కార్పొరేట్ షాపింగ్ మాల్ కు క్యూ కడుతుండడంతో జీవి మాల్ సమీపంలో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీనితో వాహనదారులు,











పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధాన రహదారిపై వాహనాలు ముందుకు సాగలేని పరిస్థితి ఏర్పడింది. అడుగు తీసి అడుగు వేయాలంటే గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లు సైతం ట్రాఫిక్ జామ్ లోనే ఇరుకోవాల్సిన సందర్భాలు వెలుగు చూస్తున్నాయి.

**సంతోషం వ్యక్తం చేస్తున్న పెద్దన్నలు:-** అభివృద్ధి చెందుతున్న మణుగూరుకి ఇంత పెద్ద కార్పొరేట్ వస్త్ర షాపింగ్ మాల్ రావడం పట్ల పెద్దన్నలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మన ప్రాంత అన్ని వర్గాల ప్రజలకు సరసమైన ధరలకే బ్రాండెడ్, నాణ్యమైన వస్త్రాలు అందుతాయని కితాబిస్తున్నారు. ఇంకా మరిన్ని వ్యాపార సంస్థలు రావాలని అప్పుడే నిజంగా మణుగూరు అభివృద్ధి చెందుతుంది, అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు చిరు వ్యాపార వర్గాల్లో దుమారం లేపుతున్నాయి. నిన్న మొన్నటి వరకు మణుగూరు కేంద్రంగా చిరు వ్యాపారులకు అండగా నిలుస్తూ అనేక వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదిగిన ఆయన ఈ ప్రాంతంలో చిరు వ్యాపారులపై అక్కసు వెళ్ళగక్కడంతో పలువురు వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ షాపింగ్ మాల్ రాకతో తమ వ్యాపారాలకు గిరాకీలు లేక అద్దెలు చెల్లించ లేక, దుకాణాలు ముసుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుదంటున్నారు. పట్టణానికి చెందిన వ్యాపారి ఎక్కడినుండో వచ్చిన బడా సంస్థలకే కొమ్ము కాయడం ఏంటని వారి తీరుపై చిరు వ్యాపారులు మండిపడుతున్నారు. ఇన్నాళ్లు పట్టణంలో ఉన్న చిరు వస్త్ర దుకాణాల్లో లభించని నాణ్యత, నమ్మకం, బ్రాండెడ్ వస్త్రాలు అన్ని కూడా ఈ వస్త్ర సముదాయంలోనే లభిస్తాయని సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదని కస్టమర్లకు పెద్దన్నలు భరోసా కల్పిస్తున్నారు.

**కార్పొరేట్ సంస్థకే ఆవర్తకుల ఆశీస్సులు:-** ఎన్నో యేండ్లుగా చిరు వస్త్ర దుకాణాలనే నమ్ముకొని జీవనోపాధి పొందుతూ అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ తాము వ్యాపారం సాగిస్తున్నామని వస్త్ర వ్యాపార నిర్వాహకులు తెలుపుతున్నారు. కానీ తమ పొట్ట కొట్టేందుకు ఆవర్తక సంఘాల పెద్దలే ఆ కార్పొరేట్ సంస్థకు సహకరించడం ఏమిటని సదరు సంఘం నాయకులపై అసహనం వ్యక్తం చేస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. మాకో న్యాయం మీ దాకా వస్తే మీకో న్యాయమా అంటూ ప్రశ్నిస్తున్నారు. సదరు వ్యాపార పెద్దలకు అన్ని వ్యాపారాలు ఉన్నాయి. కానీ అందులో వస్త్ర వ్యాపారం పట్టణంలో లేక పోవడమే వారు కార్పొరేట్ మాల్స్ కు ఆజ్యం పోస్తున్నారని విమర్శిస్తున్నారు. పేదల పొట్టలను కొట్టి పెద్దలకు పెట్టె గద్దలా వ్యవహరిస్తూ వారి సామాజిక వర్గానికి చెందిన సంస్థకు లబ్ది చేకూర్చే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. ఆవర్తకుల తీరుతో అప్పులు తీర్చలేక తాము, తమ కుటుంబాలు వ్యాపారాలు లేక వీధిన పడడం ఖాయమని, దీనితో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలే శరణ్యం అంటూ.. గగ్గోలుపెడుతూ ఆవర్తక సంఘం నేతలపై శాపనార్థాలు పెడుతున్నారు.

**అధికారుల్లో చలనం శూన్యం:-** ఏజెన్సీలోని చట్టాలను నిర్వీర్యం చేస్తూ బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టిన నిర్వాహకులపై, ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న కార్పొరేట్ షాపింగ్ మాల్ వైఖరిపై కొందరూ గిరిజన సంఘాల నేతలు అధికారులకు ఫిర్యాదులు చేసిన, నిరసనలు వ్యక్తం చేసిన అధికారుల్లో మాత్రం చలనం కన్పించకపోవడం కొస మెరుపు.

## బ్యాంక్‌లో భారీ మోసం..

**సీఐడీ దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశం..**

ఇల్లు అమ్మి ఫిక్స్‌డ్ డిపాజిట్ వేసిన వాళ్లు కొంతమంది, కొడుకులు పంపించిన డబ్బులు దాచుకున్న వారు మరికొందరు, బంగారం తనఖా పెట్టి రుణం తెచ్చుకున్న వారు ఇంకొంతమంది.. వ్యాపారం కోసం ఓడీలకు వెళ్లిన వారు మరి కొంతమంది.. వీరందరినీ మోసం చేసింది మాత్రం ఇద్దరూ ఉద్యోగులు.. ఇప్పటి వరకూ రెండు బ్రాంచ్‌ల్లో మోసం చేసిన వారు దొరికిపోయారు. చివరకు వారు చేసిన





పాపాల పుట్ట పగిలిపోయింది. దీంతో ప్రభుత్వం పూర్తి స్థాయి దర్యాప్తు కోసం సీఐడీకి కేసును అప్పగించింది. అతని పేరు నరేష్ ఐసీఐసీఐ చిలకలూరిపేట బ్రాంచ్ మేనేజర్.. మరొక అతను పేరు హరీష్ బ్యాంక్‌లో అప్రైజర్‌గా పనిచేస్తాడు. ఇద్దరూ కలిసి చేతులు కలిపారు. ఇంకేముంది తమకిష్టమొచ్చినట్లు మోసాలకు పాల్పడ్డారు. యడ్లపాడుకు చెందిన ఓ మహిళ తన ఇల్లు అమ్మగా వచ్చిన డబ్బులను చిలకలూరిపేటలోని ఐసీఐసీఐ బ్రాంచ్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసింది. అయితే కొద్దీ రోజుల తర్వాత ఆమె బ్యాంక్‌కు వచ్చి ఆరా తీయగా ఆమె డిపాజిటే లేదని సిబ్బంది చెప్పారు. దీంతో ఆమె కంగుతింది. మరికొంత మంది తాము తీసుకున్న రుణం కంటే తమ పేరుపై అధిక రుణం ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా బంగారు ఆభరణాలు తనఖా పెట్టి తెచ్చుకున్న రుణం కంటే అధిక రుణం తమ పేరు మీద ఉన్నట్లు తెలుసుకున్నారు. దీంతో ఒక్కొక్కరుగా బ్యాంక్ వద్దకు చేరుకున్నారు. అయితే బ్యాంక్ సిబ్బంది సరైన సమాధానం చెప్పలేదు. దీంతో వీరంతా వెళ్లి చిలకలూరిపేట పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మోసాలన్నింటికి కారణం మేనేజర్ నరేష్, బ్యాంక్ అప్రైజర్‌గా పనిచేస్తున్న హరీషే అని బాధితులు వాపోయారు. ఇది జరిగిన రెండు రోజుల తర్వాత ఇదే తరహా మోసాలు నర్సరావుపేట బ్రాంచ్‌లోనూ బయటపడ్డాయి. ఆయిల్ వ్యాపారులు ఓడీ తీసుకొని వ్యాపారం చేస్తున్నారు. అయితే తమకున్న లిమిట్ కంటే అధిక మొత్తంలో పెంచి దానిలో కొంత భాగాన్ని ఇతరులకు నగదు ఇచ్చినట్లు గుర్తించారు. ఇదే విషయాన్ని ఐదుగురు వ్యాపారులు బ్యాంక్‌కు వెళ్లి నిలదీయగా అప్పటి మేనేజర్ నరేష్, అప్రైజర్ హరీష్ పాత్ర ఉన్నట్లు చెప్పారు. అదే విధంగా మరికొంత మంది డిపాజిట్లలో కూడా తేడా ఉన్నట్లు తేల్చారు. దీంతో బ్యాంక్ ఖాతాదారుల్లో ఆందోళన మొదలైంది. ఖాతాదారుల ఆందోళన నేపథ్యంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బ్యాంక్‌కు వెళ్లి ఖాతాదారులతో మాట్లాడారు. అదే సమయంలో సీఐడీ డీజీ రవిశంకర్‌తో కూడా ఫోన్లో మాట్లాడారు. దీనిపై సీఐడీ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని నరేష్, హరీష్‌పై లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేసిందని ఆయన తెలిపారు. వారిద్దరిపైనే కాకుండా ఇందులో ఉన్న సిబ్బంది అందరిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పుల్లారావు డిమాండ్ చేశారు. అయితే ఖాతాదారులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం న్యాయం చేస్తుందని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా విచారణ జరిపి నష్టపోయిన వారికి న్యాయం చేస్తామన్నారు.

## భవానీలకు ఆహార సదుపాయం కల్పించిన మోహనరావు



**దేవరపల్లి అక్టోబర్ 09 సూర్య న్యూస్** యర్నగూడెంలో భవానీ మాలధరించి బెజవాడ కనక దుర్గమ్మ దర్శనార్థం సుదూర ప్రాంతాల నుండి కాలినడకన వెళు_న్న పాదచారులకు బుధవారం గ్రామానికి చెందిన శ్రామికుడు బళ్ల మోహనరావు మధ్యాహ్న భోజనం ఏర్పాటుచేశారు సాయంత్రం అల్పాహారం అందిస్తున్నట్లు తెలిపారు. పోతుల రమేష్ పోలుకొండ అబ్బులు తదితరులు సేవా కార్యక్రమంలో పాలు పంచుకున్నారు.

## రాయితీ శనగ విత్తనాలు పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి శివశంకర్**


**హలహర్వి అక్టోబర్ 09 సూర్య న్యూస్** రాయితీ శనగ విత్తనాలు ఏఓ శివ శంకర, టీడీపీ మండలం కన్వీనర్ సుధాకర్ రైతులుకు పంపిణీ చేశారు.బుధవారం హలహర్వి



మండలం బేవినల్ ,కోక్కచేడు గ్రామాలు రైతు భరోసా కేంద్రంలోని సర్పంచ్ జయ శ్రీ ,మన్మధురెడ్డి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలం వ్యవసాయం అధికారి మాట్లాడుతూ రిజిస్టర్ చేసుకున్న ప్రతి ఒక్క రైతులు కచ్చితంగా రాయితీ శనగ విత్తనాలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వం క్వీంటా రూ,9,400 నిర్ణయించియగా అందులోని 2,350 పోను రూ,7050 రైతులు చెల్లించిలన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.గ్రామ సభలో పాల్గొన్న రైతులందరికీ వ్యవసాయ సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ జయకుమార్ పాల్గొన్నారు.

## శ్రీ గురుధాం ఆశ్రమానికి...
## ఎమ్మెల్యే తాతయ్య పాదయాత్ర

**జగ్గయ్యపేట అక్టోబర్ 09 సూర్యన్యూస్** లోక కళ్యాణార్థం ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుతూ స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) బలుసుపాడులో ఉన్న



శ్రీ గురుధామ్ క్షేత్రానికి సతీసమేతంగా బుధవారం పాద యాత్ర చేశారు.ఎటువంటి విప త్తులు జరగకుండా ఉండాలని, రైతులు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఇటీవల జరుగుతున్న ప్రకృతి విపత్తులు ఉపద్రవాల దృష్ట్యా ప్రజా శ్రేయస్సు కోరుతూ, నియోజకవర్గ, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కాంక్షిస్తూ ఈ పాదయాత్ర చేస్తున్నట్లుగా తాతయ్య తెలిపారు. జగ్గయ్యపేట పట్టణంలో బంగారు కోట్ల సెంటర్లోని విఘ్నేశ్వర ఆలయం వద్ద నుండి పాదయాత్రగా బయలుదేరి జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలో శ్రీ గురుధామ్మ్ ధర్మక్షేత్రం వరకు కుటుంబ సమేతంగా శ్రేయోభిలాషులు,ఆత్మీయులు అందరితో కలిసి తాతయ్య పాదయాత్ర చేశారు.అనంతరం గురుధామ్ లో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని తాత్విక గురుదేవులు వెంకటరమణ ఆశీస్సులు తీసుకున్నారు.

## చండీయాగం లో పాల్గొన్న
## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 09 సూర్య న్యూస్** గండేపల్లి మండలం మురారి గ్రామంలో గుబ్బలమ్మ ఆలయం లో దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకుని మురారి గ్రామ



ఉపసర్పంచ్ జాస్తి వసంత్ లక్ష్మీ దుర్గ దంపతులు చండీ యాగం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వసంత్ దంపతులను ఆశీర్వదించి గుబ్బలమ్మ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి, జగ్గంపేట మండలాలు టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, పాలకుర్తి ఆదినారాయణ, గండేపల్లి తెలుగు యువత అధ్యక్షులు కుంచె రామకృష్ణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, భూపాలపట్నం ప్రసాద్, గోరిజాల వెంకన్న దొర, కానుకొలను సతీష్, ఉండవల్లి బుల్లి రాజు, గద్దె అబ్బన్న, వాలిన బూసి బాబు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా యానాది గిరిజనులకు
## వస్త్రాలు పంపిణీ

**బిజెపి జిల్లా కిషన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు**

**దుత్తలూరు అక్టోబర్ 09సూర్య న్యూస్** నిరు పేద ప్రజలను ఆదుకోవడమే హిందూ ధర్మం అంటూ బిజెపి జిల్లా కిషన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి నాయుడు



ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దుత్తలూరు, వరికుంటపాడు మండ లంలో బొగ్గుబట్టీలలో పనిచేస్తున్న నిరుపేదలైన వారిని గుర్తించి, వారికి దాతల సహకారంతో కొత్త బట్టలు గురువారం పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిదంగా పండగ పూట ప్రతి ఒక్కరు కొత్త బట్టలు వేసుకోవాలనే ఆలోచన ఉంటుందని కానీ, వారి ఆర్థిక పరిస్థితుల వలన కొత్త బట్టలు కొనలేక ఇబ్బందులు పడుతున్న వారికి ప్రకాశం జిల్లా పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ బట్టల వ్యాపారి దరిశి సత్యనారాయణ, సేవా భారతి ప్రముఖులు పోబోలు శివ సహకారంతో పేదలకు కొత్త బట్టలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.హిందూ ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరు కూడా కుల, మతాలకు అతీతంగా ఎటువంటి భిన్నాభిప్రాయాలు భేదాలు లేకుండా దసరా కానుకగా పేదలకు తమ వంతు సాయం చేయాలని కోరారు.

## డిసెంబర్ 31 లోపు రెండవ దశ 100 రోజుల
# ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు అక్టోబర్ 09 సూర్య న్యూస్** డిసెంబర్ 31 వ తేది లోపు రెండవ దశ 100 రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను





ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వంద రోజులు లక్ష్యాలపై (ఫేజ్-%××%) కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించిన రెండవ దశ వంద రోజుల లక్ష్యాల సాధన పై కలెక్టర్ సమీక్షించారు.లక్ష్యాల సాధనలో వెనుకబడకూడదని అధికారులను ఆదేశించారు.వ్యవసాయ శాఖకు సంబంధించి 100 రోజుల ప్రణాళికలో భాగంగా చేపడుతున్న విత్తన పంపిణీ,పొలం పిలుస్తోంది తదితర కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తిచేయాలని కలెక్టర్ డీఏవో ను ఆదేశించారు. అలాగే 95 కిచెన్ గార్డెన్స్, 50 స్కూల్ న్యూట్రిగార్డెన్స్ ను కూడా పూర్తిచేయాలని సూచించారు. సెరికల్చర్ కి సంబంధించి 12 ఎకరాల్లో మల్బరీ ప్లాంటేషన్, కిసాన్ నర్సరీ ల పెంపకం, బైవోల్టీన్ కకూన్స్ హార్వెస్టింగ్, తదితర కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు..నిర్దేశించిన లక్ష్యం మేరకు చేపలు, రొయ్యల ఉత్పత్తి, ఫిషింగ్ లైసెన్సుల జారీ, ఇతర కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.వంద రోజుల్లో 200 ఎకరాల్లో ఉద్యాన పంటల ఏరియా విస్తరణతో పాటు ఆయిల్ పాం ఏరియా విస్తరణ పై కూడా దృష్టి పెట్టాలని కలెక్టర్ ఉద్యాన శాఖ అధికారులు ఆదేశించారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి %చీ=జు+టా% కింద చేపడుతున్న 1200 గోకులం లను వంద రోజుల్లో గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ డ్వామా అధికారిని ఆదేశించారు.పరిశ్రమల శాఖకు సంబంధించి 300 %మీవీజు% లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యాన్ని సాధించడం తో పాటు వీటి ద్వారా ఎంతమందికి ఉపాధి కల్పించాము అన్న వివరాలను పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించారు.. ఉపాధి పొందిన వారి వివరాలు కార్మిక శాఖ వద్ద కూడా తప్పనిసరిగా ఉండాలని, ఆ మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు.. విద్యుత్ శాఖకు సంబంధించి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన కింద ఎక్కువ మంది వినియోగదారులను గుర్తించాలని సూచించారు. పుచ్చకాయలమాడ గ్రామంలో బుక్ చేసుకున్న 6 మందికి వెంటనే సోలార్ విద్యుత్ అందించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ ని కలెక్టర్ ఆదేశించారు. అటవీ శాఖ సంబంధించి శాఖ కార్యక్రమాల తో పాటు ఎన్ఆర్ఈజీఎస్, అటవీ శాఖ కన్వర్జెన్స్ తో చేపట్టే కార్యక్రమాలను కూడా 100 రోజుల లక్ష్యాలలో చేర్చాలని కలెక్టర్ ఆదేశించారు.రవాణా శాఖకు సంబంధించి చిన్నటేకూరు గ్రామం వద్ద ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ నిర్వహణ పై కలెక్టర్ అర తీశారు.. విద్యా శాఖకు సంబంధించి 10వ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా ఆన్లైన్ లో పాఠాలు బోధించేందుకు నెల లోపు జిల్లా స్థాయిలో వర్చువల్ క్లాస్ రూం ను ఏర్పాటు చేయాలని, ఇది పెద్ద ల్యాబొరేటరీ లా ఉండాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు..స్కిల్ డెవలప్మెంట్ కి సంబంధించి స్కిల్ ట్రైనింగ్ సెంటర్ల ద్వారా ఇచ్చిన శిక్షణ వల్ల,జాబ్ మేళాల ద్వారా ఎంతమందికి ఉద్యోగాలు కల్పించారు అన్న వివరాలను పత్రికా ప్రకటన తో పాటు ఆన్లైన్ పోర్టల్ లో కూడా అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఉపాధి కల్పన శాఖ అధికారులను, స్కిల్ డెవలప్మెంట్ అధికారులను ఆదేశించారు.తుగ్గలి గిరిజన సంక్షేమ పాఠశాలకు రూ.4.5 లక్షలతో కాంపౌండ్ వాల్ మంజూరు చేశామని, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలకు సంబంధించి టాయిలెట్ అవసరం ఉన్న వసతి గృహాలన్నిటికీ ఎస్టిమేట్ లను సిద్ధం చేయాలని, స్వచ్ఛ భారత్ కింద వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.వీటిని ఆర్డబ్ల్యూఎస్, ఎపిఈడబ్ల్యు ఐడిసి ల ఆధ్వర్యంలో నిర్మించాలని కలెక్టర్ ఆదేశించారు..కర్నూలు కార్పొరేషన్ కు సంబంధించి నగరంలో మెయిన్ రోడ్ లలో గుంతలు ఉన్నాయని, వాటికి ప్యాచ్ వర్క్ లను కూడా లక్ష్యంలో చేర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ కి సంబంధించి 52 కోట్ల రూపాయలతో పల్లె పండుగ ద్వారా చేపడుతున్న 70 కిలోమీటర్ల సీసీ రోడ్ల ను సంక్రాంతి లోపు పూర్తి చేయాల్సి ఉందని, కలెక్టర్ పంచాయతీరాజ్ ఎస్ఈ ని ఆదేశించారు.చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన ఆపరేషన్ లోకి తీసుకొని రావాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ కి సంబంధించి డిసెంబర్ 31 వ తేది నాటికి 4 వేల 672 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..మిగిలిన శాఖలకు సంబంధించిన లక్ష్యాలను కూడా కలెక్టర్ సమీక్షించారు.

"పల్లె పండుగ" ను విజయవంతంగా నిర్వహించాలి జిల్లాలో అక్టోబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు చేపట్టనున్న "పల్లె పండుగ" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ కింద సిసి రోడ్లు, బిటి రోడ్లు, హార్టికల్చర్ ప్లాంటేషన్, గోకులంలకి సంబంధించి 100 కోట్లకు పైగా పనులను మంజూరు చేశామని, వీటికి శంకుస్థాపనలు చేసి పనులు మొదలు పెట్టాలన్నారు.. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు "పల్లె పండుగ" కార్యక్రమంలో పాల్గొంటారని, అందుకు సంబంధించి గ్రామాల వారీగా షెడ్యూల్ ను ఈ రోజు లోపు పంపాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు. సమావేశంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, డిఆర్ఓ చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అసంఘటితరంగా కార్మికులకు
## సమగ్ర చట్టం చేయాలి

**:ప్రగతిశీల కార్మిక సమాఖ్య**

**దేవరపల్లి అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండలం లో దుద్దుకూరులో ప్రగతిశీల కార్మిక సమాఖ్య ఆధ్వర్యంలో కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించిన కరపత్రాలు



విడుదల చేస్తూ ప్రగశీల కార్మిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే మస్తాన్ మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులందరికీ సమగ్ర చట్టం చేయాలని విశాఖ ఉక్కు తో సహా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటు కరణ ఆపాలని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ లేదంటూనే 4000 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని విశాఖ ఉక్కుపై కూటమి ప్రభుత్వం నోరు విప్పక పోవడం విచారకరం అని ప్రవేటి కరణపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తెలియజేయాలని మస్తాన్ అన్నారు.ఈ కార్యక్రమంలో పి కే ఎస్ జిల్లా కమిటీ సభ్యులు గంట కృష్ణ,సిహెచ్ నాగరాజు, లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షులు ఉస్సే ప్రసాద్, అధ్యక్షులు పఠాన్, బాజీ వర్కర్స్ యూనియన్ సభ్యులు వెంకటరావు, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో వ్యక్తి మృతి



**హలహర్వి అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని నిట్రావట్టి గ్రామంలో లక్ష్మన్న వయసు 30 సం,గుండె పోటుతో రావడంతో మెరుగైన వైద్యం కోసం ఆలూరు ప్రభుత్వం హాస్పిటల్ తరలించగా ఫలితం లేక రాత్రి మృతి చెందాడు.బుధవారం విషయం తెలుసుకొని గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం,సొదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు పార్తివదేహాన్నికీ పూల మాలలు వేసి నివాళులర్పించారు.మృతునికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

## సరస్వతి దేవి అలంకరణ



**దేవరపల్లి అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో చెరువు దగ్గర కొలువై ఉన్న విజయ్ కనకదుర్గ దేవి అమ్మవారి ఆలయం వద్ద బుధవారం నాడు సరస్వతి దేవి అలంకరణతో పూజ జరిగినది.ఈ సందర్భంగా పెన్నుల పుస్తకంలు పాలడుగుల పూర్ణేశ్వరరావు కుమారి దంపతులు మరియు ప్రసాదు భక్తులకు అందజేశారు. గురు భవాని బొల్లమ్ వెంకటేశ్వరరావు (భవాని )తెలిపారు.

## అన్న క్యాంటీన్ల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలి

**నోడల్ ఆఫీసర్లతో కమిషనర్ భావన ఐఏఎస్**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 09సూర్య న్యూస్** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ల నిర్వహణను సక్రమంగా జరిగేలా నగరపాలక అధికారులు చర్యలు



చేపడుతున్నారు.ఈ మేరకు నగరపాలక సంస్థ కార్యాల యంలో సంబంధిత నోడల్ అధికారులుగా నియమిం చబడిన వార్డు సచివాల యాల అడ్మిన్లు, వార్డు ఎమినిటీస్ కార్యదర్శులతో కమిషనర్ సమావేశ మయ్యారు. కాకినాడ నగరంలో ఉన్న ఐదు అన్న క్యాంటీన్ల నిర్వహణ పూర్తిగా పారదర్శకంగా ఉండేలా ప్రతి సమాచారాన్ని ఆన్లైన్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో రోజుకి ఎంత మంది భోజనం చేశారు వంటి వివరాలను పూర్తిగా ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు.దీనిపై ఉన్నతస్థాయిలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. అలాగే అన్న క్యాంటీన్ల నిర్వహణ విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేదలకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ సుధాకర్, వార్డు సచివాలయాల అడ్మిన్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# అమ్మ అనుగ్రహంతో...అమరావతి, పోలవరం పూర్తి చేస్తాం

**నవరాత్రి ఉత్సవాలపై 92% భక్తుల సంతృప్తి...సామాన్య భక్తులకే తొలి ప్రాధాన్యం....జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**విజయవాడ అక్టోబర్ 09 సూర్య న్యూస్** తమపై ఎంతో నమ్మకంతో గెలిపించిన రాష్ట్ర ప్రజల ఆకాంక్ష అయిన అమరావతి, పోలవరం నిర్మాణాలు అమ్మ అనుగ్రహంతో నిర్దేశిత సమయంలో పూర్తి చేస్తామని జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. మూల నక్షత్ర పర్వదినమైన బుధవారం సరస్వతీ దేవి అవతారంలో కొలువుతీరిన జగన్మాతను సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. ఎస్. రామారావు, దేవాలయ అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం తీర్థ, ప్రసాదాలు, అమ్మవారి చిత్రపటం బహుకరించారు. అనంతరం మీడియా పాయింట్లో మాట్లాడుతూ కూటమిపై నమ్మకంతో గెలిపించిన ప్రజల ఆకాంక్షలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు ప్రభుత్వానికి జగన్మాత అనుగ్రహం ఉండాలని కోరుకున్నానన్నారు. సామాన్య భక్తులకు జగన్మాత దర్శనంలో ప్రాధాన్యం



కల్పించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా దేవాలయంలో దేవదాయ శాఖ, జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు చక్కగా ఉన్నాయని 92% భక్తులు తమ తమ అభిప్రాయాలను దేవస్థానం నిర్వహించిన ఫీడ్ బ్యాక్ లో తేలిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శరన్నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లు చాలా పటిష్టంగా ఉన్నాయన్నారు. భక్తుల కోసం దేవస్థానం, జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో బాధ్యతలు నిర్వహిస్తున్నాయని ప్రశంసించారు. క్యూ లైన్లలోని భక్తులకు మంచినీరు, మజ్జిగ, పాలు వంటి ద్రవపదార్థాలు..అత్యవసర సమయంలో వైద్యం అందించేందుకు వైద్య శిబిరాలు కూడా నిర్వహించడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

సూర్య
గురువారం 10 అక్టోబర్, 2024

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**హలహర్వి అక్టోబర్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని బాపురం గ్రామంలో బళ్ళారి రామన్న ఆహ్వానం మేరకు ఏన్డీఏ కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాణా



కలుస్తూ డబ్బా మేళాలతో గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు శ్రీనివాసులుకు ఘనంగా స్వాగతం పలికారు.ఆనంతరం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, సోదరుడు శ్రీనివాసులు వివాహ వేడుక పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బాపురం సర్పంచ్ భర్త నాగేంద్ర,హనుమంత్ రెడ్డి,భీమప్ప చౌదరి,జెడ్పిటిసి లింగప్ప,రాజశేఖర్,గూళ్యం బజారప్ప,చింతకుంట బసప్ప,భగత్ సింగ్ యూత్ పచ్చర్లపల్లి జనార్దన్,రంగప్ప,తదితరులు పాల్గొన్నారు.

## మెప్మా పట్టణ మహిళా సమాఖ్య
# కొత్త కార్యవర్గం

**జగ్గయ్యపేట అక్టోబర్ 09 సూర్యన్యూస్ :** మెప్మా సిటీ మిషన్ మేనేజర్ సత్యవతి ఆధ్వర్యంలో బుధవారం మెప్మా కార్యాలయంలో మహిళలతో సమావేశం



నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణ మహిళ సమాఖ్య యొక్క నూతన పాలకవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.పట్టణ మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ షేక్ నజీమున్, వైస్ ప్రెసిడెంట్ కాకాని పావని,సెక్రటరీ గోనెల పద్మావతి ,జాయింట్ సెక్రటరీ అనపర్తి పద్మ, కోశాధికారి కోమటి ఝాన్సీలను సమైక్య సభ్యులు ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన సమైక్య ప్రెసిడెంట్ నజీమున్ మాట్లాడుతూ మెప్మా విభాగం లోని అన్ని సమాఖ్యలు మరియు సంఘాల సభ్యులను మరింత బలోపేతం చేసి సభ్యులకు అన్ని విధాలుగా ప్రభుత్వ పథకాలు అందిస్తూ వారికి సహాయ పడతామని తెలియజేసారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిఎంఎం సత్యవతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సిఓ లు నిర్మల కుమారి, వెంకట్, శ్రీ దుర్గ, టిఎల్ఎఫ్ ఆర్పి లావణ్య, సమాఖ్య ఓబి సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మండలంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ
# అభయాన కార్యక్రమం

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 09 సూర్య న్యూస్** ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ స్వాతి లక్ష్మీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభయాన కార్యక్రమం






నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి వారికి బిపి షుగర్ రక్త పరీక్షలు చేశారు అక్కడ ఉన్న గర్భిణీలకు తగిన సలహాలను ఇచ్చి అవసరం ఉన్నవారికి ఉచిత స్కానింగ్ పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మొత్తం 48 గర్భవతులు పాల్గొన్నారు అనంతరం వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించి గర్భవతిగా నమోదైనప్పుడు నుంచి డెలివరీ అయ్యే వరకు నెలనెలా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రము నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ మోహన్ రావు, పి హెచ్ ఎన్ చెన్నమ్మ, వెంకట లక్ష్మమ్మ, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు



**ఆత్రేయపురం అక్టోబర్09 సూర్య న్యూస్:** మండల గ్రామాల్లో దుర్గమ్మ అమ్మవార్ల ఆలయాల్లో దేవీ నవరాత్రులు సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక పూజలు చేశారు.రావులపాలెం మండలం ఈ సందర్భంగా ఈతకోట శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని దర్శించుకుని ఊబలంక అంకాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు ఎమ్మెల్యే చేశారు. అనంతరం ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని బండారు తెలిపారు. అలాగే బుధవారం పలు ఆలయాల్లో సరస్వతి పూజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని పూజ చేశారు.

## మీ దయ మాకు ఎల్లప్పుడూ ఉండాలి తల్లి



**పామిడి అక్టోబర్ 09 సూర్య న్యూస్** దసరా నవరాత్రులలో భాగంగా మామిడి పట్టణంలో ఉన్నటువంటి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని సరస్వతి దేవిగా అలంకరించారు.అమ్మవారిని దర్శించుకునేందుకు విద్యార్థులు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు కాదులు మాట్లాడుతూ మేము ఎల్లప్పుడూ బాగుంటాలంటే సరస్వతి దేవి మా పిల్లలకు చేసే ఈ వృత్తిలోనైనా మీ దయ మాపై చల్లగా ఉండాలి తల్లి అని పట్టాదులు అన్నారుఎందుకంటే ఎవరు ఏ పని చేయాలన్నా సరస్వతి దేవి అనుగ్రహం ఏ రంగంలోనైనా అభివృద్ధి కావడానికి ఆస్కారం ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామిడి ఆయుష్ వైద్యాధికారి కృష్ణవేణి, కల్లమడి రాజేష్,ఎర్రి స్వామి, ఆలయ కమిటీ సభ్యులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిండికేట్లకు బ్రేక్ పడేనా...!

### మద్యం షాపుల దరఖాస్తులకు గడువు పెంచిన సర్కారు..ఆదాయం పెంపుపై దృష్టిసారింపు

### 11 వరకు దరఖాస్తులు స్వీకరణ..15 న దుకాణాలకు లాటరీ డ్రా

**ఏపీ స్టేట్ బ్యూరో అక్టోబర్ 09సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం మద్యం దుకాణాలకు సంబంధించి టెండర్ల ప్రక్రియ గడువును 11 వరకు పెంచింది. ఈనెల 2న మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణను ప్రారంభించి ఈనెల 9 న అంటే నేటితో ముగించాలని నిర్ణయించారు. ఈనెల 11న మద్యం షాపులకు సంబంధించి డ్రా తీయాలని నిర్ణయించారు. కానీ ప్రభుత్వం గడువును పెంచుతూ ఉత్తర్వులు బుధవారం జారీ చేసింది. ఈ ఉత్తర్వులు ప్రకారం మద్యం దుకాణాలకు దరఖాస్తులను ఈనెల 11 వరకు స్వీకరించనున్నారు. ఈనెల 15న మద్యం దుకాణాల లాటరీని అధికారుల సమక్షంలో తీయనున్నారు. తాజా నిర్ణయంతో మద్యం దుకాణాలకు దరఖాస్తుకు మరో రెండు రోజులు పెరగడంతో పోటీ పెరిగే అవకాశం కనిపిస్తుంది. ప్రభుత్వానికి కూడా దరఖాస్తుల రూపంలో మరింత ఆదాయం సమకూరనుంది. ఏపీ 3396 దుకాణాలు..ఏపీ లో మొత్తం 3396 మద్యం దుకాణాలు ఉన్నాయి. అత్యధికంగా తిరుపతి జిల్లాలో 227 దుకాణాలు ఏర్పాటుకానున్నాయి. నెల్లూరులో 182, పశ్చిమగోదావరి జిల్లాలో 175, ప్రకాశంలో 171 దుకాణాలు ఏర్పాటు అవుతాయి. అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 40, మన్యం జిల్లాలో 52 దుకాణాలు మాత్రమే ప్రభుత్వం కేటాయించింది. ఈ దుకాణాలకు



ప్రభుత్వం దరఖాస్తులను కోరగా మంగళవారం సాయంత్రానికి 39,259 దరఖాస్తులు అందాయి. గడువు పెంపుతో ఆయా దుకాణాలకు మరింత దరఖాస్తులు రావడంతో పాటు దరఖాస్తు రుసుం కింద వచ్చే ఆదాయం కూడా భారీగా పెరుగుతుందని కోణంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఆన్లైన్ లో సాంకేతిక సమస్యలు, పండగ సెలవులు కారణంతో కొంతమంది దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటువంటి వారందరికీ పెంచిన గడువు ఓ వరంలా లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు టెండర్ల విషయంలో సిండికేట్ వ్యూహాలు అమలు చేశారని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. రాజకీయ నాయకుల అండదండలు, అనుచరుల బెదిరింపులు కారణంగా ప్రభుత్వానికి దరఖాస్తుల రూపంలో రావాల్సిన ఆదాయానికి గండి పడిందని అనుమానాలు ఉన్నాయి. సిండికేట్ వ్యూహాలకు ప్రభుత్వం పెంచిన గడువు కొంత బ్రేక్ వేసేలా కనిపిస్తుంది. కొన్ని జిల్లాల్లో కొంతమంది నాయకులు ప్రత్యర్థి పార్టీల నాయకులతో కలిసి సిండికేట్ వ్యూహం అమలు చేస్తున్నారు.

## వన దేవత అలంకారం లో
# గ్రామ దేవత మంచాలమ్మ

**మంత్రాలయం అక్టోబర్09 సూర్య న్యూస్** మండల కేంద్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఉన్న గ్రామ దేవత మంచాలమ్మ ను వన దేవత అలంకారం



లో బుధవారం దర్శనమిచ్చారు. దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల లో భాగంగా ఏడవ రోజు గ్రామ దేవత మంచాలమ్మ కు వేద మంత్రాలు పటిస్తు నది జలాల తో అభిషేకం నిర్వహించి కుంకుమ అర్చన నిర్వహించారు. గ్రామ దేవత మంచాలమ్మ నువివిధ రకాల ఆకులతో సుందరంగా అలంకరించి పట్టు వస్త్రాలు సమర్పించి మంగళారతి నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ముందుగా మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి కిమొక్కులు చెల్లించుకున్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో దర్శనమిస్తున్న దుర్గమ్మ

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 09 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలోని పవిత్ర పుణ్యక్షేత్రం మైన శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాలలో భాగంగా



మంగళవారం శ్రీ సరస్వతి దేవి అలం కరణలో దర్శనమిస్తున్న దుర్గమ్మ ఆలయ వేద పండితులు ముందుగా సరస్వతి దేవికి పూజలు నిర్వహించి అనంతరం చిన్నపిల్లలకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు భక్తులు వందల సంఖ్యలో పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసాన్ని చేయిం చుకున్నారు, పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పలకలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి బీహెచ్ వి ఎస్ ఎన్ కిషోర్ కుమార్ ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు(వాసు) ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పంపిణీ చేసిన కర్లపాటి ట్రస్ట్



**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 09 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి రామానంద సరస్వతి స్వామి వారి ఆశీస్సులతో హెచ్ఐవి బాధిత పిల్లలకు అక్టోబర్ మాసానికి పౌష్టికాహారాన్ని, దుప్పట్లు బుదవారం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం లో అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు.స్వామి వారి ఆశీస్సులతో ట్రస్టు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగించినట్లు తెలిపారు.ప్రస్తుతం ఆరు వేల రూపాయల విలువైన ఆహార సామాగ్రిని బాలలకు అందజేస్తున్నామని అన్నారు కాగా ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరరావు , శ్రేయసు ప్రతినిధి లక్ష్మి, ట్రస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విప్లవకారుడు చేగువేరా వర్ధంతి

**కాకినాడ బ్యూరోఅక్టోబర్ 09 సూర్య న్యూస్** వైద్యుడు, రచయిత, మేధావి, విప్లవకారుడైన చేగువేరా ముఖాకృతి ప్రపంచవ్యాప్తంగా విప్లవ భావాల సంస్కృతికి ప్రపంచ చిహ్నంగా మారిందని ఇ%శీ%డుగల ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో చేగువేరా వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుక్తవయసులో అమెరికా అంతా చేగువేరా పర్యటించి అచ్చట నెలకొన్న పేదరికం చూసి పరివర్తన చెందారని అన్నారు. ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ ,నూతన వలసవాదం సామ్రాజ్యవాద ఫలితమేనని ఆయన తుది నిర్ణయానికి వచ్చారని అన్నారు. చేగువేరా అటు మంచి గాను, ఇటు చెడుగాను కీర్తింపబడ్డారని అన్నారు. 20వ శతాబ్దపు 100 మంది అతి ప్రభావంతమైన వ్యక్తులలో ఆయన ఒకరిగా టైం మ్యాగజైన్ పేర్కొందని అన్నారు. 1967 అక్టోబర్ 9న 39 ఏళ్ల వయసులో ఆయన మరణించారని ప్రసాద్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా తదితరులు పాల్గొన్నారు.



## అధికారులను సన్మానించిన
# బిజెపి నాయకులు

**పామిడి అక్టోబర్ 09 సూర్య న్యూస్** నూతనంగా బాధ్యతలు తీసుకున్నటువంటి తాసిల్దార్ శ్రీధర్ మూర్తి ఈ ఓ ఆర్ డి మురళీకృష్ణ ఎంపీడీవో తేజస్నా అధికారులను సన్మానించారు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ మండలంలో పట్టణంలో చాలామంది నిరుపేదలు ఉన్నారు.రైతులకు ప్రజలకు ప్రభుత్వం నుండి పథకాల గురించి పూర్తిగా తెలియజేసి లబ్ధి ఈ కార్యాలయాలు ఒక్కరికి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ అంజి నాయక్, లక్ష్మీదేవి, రైజింగ్ రాజశేఖర్, రమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు





# మాన్యశ్రీ కాన్షీరామ్ 18వ వర్ధంతి వేడుకలు

### భారతదేశ మొదటి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు..ఫాతిమా షేక్ 124 వ వర్ధంతి

**కర్నూలు అక్టోబర్ 09సూర్య న్యూస్** కులాన్ని నిర్మూలిద్దాం - బహుజన సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టిన బహుజనుల గొంతుక , పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని యస్సీ యస్టీ బిసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు.మాన్యశ్రీ కాన్షీరామ్18వ వర్ధంతి ఫాతిమా షేక్ 124 వ వర్ధంతి కార్యక్రమాన్ని యస్సీ యస్టీ బిసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు నంది.విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కాన్షీరామ్ వర్ధంతి కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి, పాల్గొన్నారు.ఈ సందర్భంగా పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ 1984 ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజు మాన్యశ్రీ కాన్షీరామ్ బహుజన సమాజ్ పార్టీని స్థాపించి ఒక ఓటు - ఒక నోటు అనే



నినాదంతో ప్రజల దగ్గరికి వెళ్లి ప్రచారం చేస్తూ రాజ్యాధికారం కోసం కృషి చేసిన బహుజనుల ఆశాజ్యోతి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన "మాస్టర్ కీ "రుచిని బహుజనులకు చూపించిన బహుజనుల దిక్సూచి కాన్షీరామ్ అని ఆమె తెలిపారు. బహుజనుల పై అన్యాయాలు, అత్యాచారాలు, దాడులు పోవాలంటే మనం అధికారంలోకి రావాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. 85 శాతం ఉన్న మనం 15 శాతం ఉన్న వాళ్లకు రాజ్యాధికారం అప్పజెప్పటం ఏమిటని ప్రశ్నిస్తూ,మన ఓట్లు మనమే వేసు కుందామని పిలుపునిచ్చిన మాన్యశ్రీ కాన్షీరామ్ అడుగు జాడల్లో బహుజనుల మంతా నడుద్దామని, అప్పుడే మాన్యశ్రీ కాన్షీరామ్ కు మనమిచ్చే ఘన నివాళి అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఐక్య వేదిక జిల్లా కమిటీ సభ్యులు ఖాసింబీ ,రంగమ్మ, అమినాబీ తదితరులు పాల్గొన్నారు.


EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## శ్రీకృష్ణ కమిటీ యాదవ సంఘం ఆధ్వర్యంలో

# ఘనంగా దసరా ఉత్సవాలు

### పాల్గొన్న సెంట్రల్ ఎంఎల్ఏ బోండా ఉమామహేశ్వరరావు

**విజయవాడ అక్టోబర్ 09 సూర్య న్యూస్** దసరా పండుగ పురస్కరించుకుని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిధి కండ్రిక ప్రాంతంలోని శ్రీకృష్ణ కమిటీ యాదవ సంఘం



ఆధ్వర్యంలో బుధవారం దసరా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. స్థానిక ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి ఆశీర్వచన ఇచ్చి ప్రసాదములు అందజేశారు. అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ కృష్ణ కమిటీ యాదవ సంఘం ఆధ్వర్యంలో 27 ఏళ్లుగా దసరా మహోత్సవాలు జరగటం అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమము నిర్వాహకులు, టీడీపీ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చైనాలో సెపక్ తక్రా క్రీడలో తళుక్కుమన్న

# ఆలూరు క్రీడాకారుడు కురువ మధు

### ఘనంగా సన్మానించిన మదాసి/మదారి కురువ సంఘం కమిటీ సభ్యులు

**కర్నూలు బ్యూరో అక్టోబర్ 09సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గకేంద్రంలో ఉన్న అతిథి గృహంలో ఆలూరు తాలూకా మదాసి మదారి



కురువ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మన భారత జట్టు తరపున సెపక్తక్రా ఆటలో అంతర్జాతీయ క్రీడకు భారత జట్టు తరుపున నాయకత్వం వహించిన ఆలూరు నివాసి కురువ మధు చైనాలో ఆడిన ఆటలో కాంస్య పథకం సాధించడం జరిగింది. ఈ శుభ సందర్భంగా ఆలూరు నియోజకవర్గం మాదాసి మదారి కురువ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కురువ మధును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సెపక్తక్రా క్రీడాకారుడు కురువ మదుకు మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఇంకా అంచలంచలుగా ఎదగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామని కర్నూలు జిల్లాలో మారుమూల నియోజకవర్గమైన ఆలూరులో అంతర్జాతీయ స్థాయికెదగడం మా నియోజకవర్గ ప్రజలు గర్వించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మదాసి కురువ సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, తాలూకా గౌరవ అధ్యక్షుడు రంగన్న, కన్వీనర్ కౌడికే రాజు, కర్నూలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బజారప్ప, ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్, తాలూకా ప్రధాన కార్యదర్శి మల్లయ్య, టిడిపి యువ నాయకుడు బెలగంటి కురువ హనుమప్ప, మాజీ సర్పంచ్ మల్లికార్జున, ఎల్లార్తి సర్దార్, తిప్పేశా, ఆరికేరి చంద్ర, లింగమూర్తి, రాజు, ఆనంద్, బసవరాజు, గోబీ బసవరాజు, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## టూరిజం కార్మికుల సమస్యలు

# పరిష్కారం చేయాలి

**అనంతగిరి అక్టోబర్ 09 సూర్య న్యూస్** సిఐటియు ఆధ్వర్యంలో అనంతగిరి జడ్పీటీసీ దీసరిగంగరాజు గౌరవ పర్యాటక శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ కి వినతి ద్వారా విన్న వించారు అనంతగిరి మండలంలో పర్యటించిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి



కందుల దుర్గేష్ గారికి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ టూరిజం కార్మికుల సమస్యలపై, కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చిన అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు సిఐటియు మండల కార్యదర్శి టోకూరు%అ%సర్పంచ్ కిల్లో మోస్య వినతి లో ఆప్కాస్ లో ఉన్న 129 మంది కార్మికులకు వేతనాలు పెంచాలి. డైలీ వేజ్ కార్మికులను ఉద్యోగా భద్రత కల్పించాలిసమాన పనికి సమాన వేతనం ఇవ్వాలిఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తో అనంతగిరరి జడ్పిటిసి దీసరి గంగరాజు మాట్లాడుతూ బొర్రా కేవ్స్ వద్ద గిరిజన చట్టాలను 1/70చట్టానిపీసా చట్టాన్ని ఉల్లాంఘించి అక్రమంగా నిర్మించిన జిప్ లైన్ అనుమతులు రద్దు చేసి చట్టా పరిధిలో స్వాదీనం చేసి ఐటిడిఏ లేదా స్థానిక పంచాయితీ సొసైటీ ల ద్వారా నడపాలని పిర్యాదు చేయగా ఈ విషయంపై చర్యలు తీసుకుంటామని మంత్రి గారు స్పందించారు. టూరిజం శాఖ పరిధిలో టూరిజం కార్మికుల సమస్యలపై, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు డివిజన్ పరిధిలో టూరిజం కార్మికులు పర్మినెంట్ ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు 144 మంది ఆఫ్కస్ హౌట్ సోర్సింగ్ కార్మికులు 129 మంది డిష్ వాష్ ర్స్ 29మంది, గార్డెనర్స్ 31మంది , సెక్యూరిటీ గార్డ్స్33 మంది చొప్పున 6 యూనిట్ లలో 255 మంది కార్మికులు ఉన్నారు. కాగా చాలిచాలని వేతనాలతో కార్మికుల కుటుంబాలు గడుపుతున్నారు. టూరిజం శాఖ నుండి కోట్లాది రూపాయలు వచ్చిన వారి జీతాలు పెంచటం లేదు పెంచాలని కార్మికులకు గ్రాడ్యుటీ సౌకర్యం కల్పించాలని ఆప్కాస్ లో ఉన్న కార్మికులను ప్రభుత్వ పథకాలు వర్తించేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అలాగే అనంతగిరి పోలీస్ స్టేషన్ కు ఆనుకుని ఉన్న టూరిజం రెస్టారెంట్ స్థానిక నిరుద్యోగులకు సొసైటీ ద్వారా నడిపించుటకు అనుమతులు ఇవ్వాలని మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిఐటియు మండల కార్యదర్శి టోకురు సర్పంచ్ కిల్లో మోస్య దీసరి బుద్దరాజు, డి.వి జయ కుమారపి, లక్ష్మణరావు, ప్రసాద్నగేష్మోహన్, నాగేశ్వరరావు, సుందర్ రావు, వెంకట్రావు, సన్యాసమ్మ పాల్గొన్నారు. మంత్రి పర్యటనలో ఉన్న టిడిపి అరకు ఇన్ చార్జి సియ్యారి దొన్నుదొర, జనసేన రాష్ట్ర కార్యదర్శి వంపూరి గంగులయ్య, టిడిపి అరకు మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, అనంతగిరి జనసేన మండల అధ్యక్షుడు చిట్టం మురళి, పాంగి రవీంద్ర, టోకురు మాజీ సర్పంచ్ దొన్ను, వైస్ సర్పంచ్ గెమ్మెలి నర్సన్న, అనంతగిరి వైస్ సర్పంచ్ పాంగి అర్జున్, గిరిజన సంఘంనాయకుడు నరాజీ, సురేష్ బాబు పాల్గొన్నారు.

## జె ఎల్ ఏం నుండి ఎ ఎల్ ఏం గా పదోన్నతి పొందిన...

# పూర్వ విద్యార్థులకు ఇన్స్పైర్ సక్సెస్ మీట్ లో సత్కారం

**మహబూబాబాద్ అక్టోబరు09 సూర్య న్యూస్:** మహబూబాబాద్ లో జె ఎల్ యమ్ కోచింగ్ సెంటర్ ఇన్స్పైర్ ఇండియా అకాడమి స్థాపించి 5 సంవత్సరాలు అవుతోంది. డైరక్టర్ ప్రశాంత్ వర్మ సారథ్యం లో నిర్వహించబడుతున్న ఈ కోచింగ్ సెంటర్ నేటికీ విజయవంతంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. అందులో భాగంగా ఈరోజు హరిత కాకతీయ లో 5 వ వార్షికోత్సవ దినోత్సవంతో పాటు, ఇన్స్పైర్ ఇండియా అకాడమీ కోచింగ్ సెంటర్లో కోచింగ్ తీసుకొని జె ఎల్ ఏం గా ఉద్యోగం సాధించి, ఎ ఎల్ ఏం గా పదోన్నతి పొందిన ముప్పై మంది ఉద్యోగస్తులను అభినందిస్తూ సన్మానించడం జరిగింది. ముఖ్య అతిథులుగా హాజరు అయినా ఎ ఎల్ ఏం లు వారి వారి అనుభవాలను పంచుకోవడం తో పాటు, వారు సాధించిన ఉద్యోగంలో డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పాత్ర ఏ రీతిలో ఉంది, ఆయన పెట్టిన ఎఫర్ట్ అంచెలంచెలుగా నిరుద్యోగులకు చేస్తున్న సేవా ఎనలేనిదని కొనియాడారు. సార్ సిలబస్ చెప్పే విధానం నుంచి ప్రతి ఒక్కరి మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకున్న విధానం గురించి వివరించారు. 2018 లో వాళ్ళు సరైన సిలబస్ లేని బుక్స్ లేని సమయంలో ప్రశాంత్ వర్మ సార్ దృష్టి సారించి ఆ టైంలోనే ప్రత్యేకమైన పుస్తకం ఆవిష్కరణ చేశారు. అది మాకు ఈరోజు ఈస్థాయిలో ఉండడానికి సహకరించిందని అన్నారు.






డైరక్టర్ మాట్లాడుతూనేను పదమూడు యేండ్ల నుండి సుధీర్ఘ శిక్షణ అనుభవం కలిగి ఉన్న, సాధారణ ఐటిఐ విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలంటే ఇవ్వడం కష్టం, ఎందుకంటే వాళ్ళు కాలేజ్ లో ఉండే పరిస్థితులు అలా ఉంటాయి. అయినా నా అనుభవంతో నాకున్న టీచింగ్ స్కిల్ తో వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు సిలబస్ చెప్పా, వారికి ఈ సొసైటీలో చదవడం వల్ల ఉపయోగం, జాబ్ సాధిస్తే వచ్చే గౌరవం గురించి నేర్పించను. తద్వారా వాళ్ళు కుదురుగా ఉండి చెప్పింది విని పరీక్ష రాసి ఉద్యోగం సాధించారు. ఇప్పటి వరకు దాదాపు మిగితా కోచింగ్ సెంటర్ల కంటే మన దగ్గర సక్సెస్ రేట్ 70% శాతం ఉంది. అంటే ప్రతి పది మందిలో ఏడుగురికి జాబ్ వచ్చేలా శిక్షణ ఇచ్చాం. ఇంకా ముందు ఎలాంటి కాంపిటేట్ పరీక్షలు ఉన్న ప్రస్తుత పోటీ ప్రపంచనికి అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ ఇస్తాము. ఈ ఐదు సంవత్సరాల్లో కూడా ఎంతో మంది విద్యార్థులకు ఆయా శాఖల్లో అనగా %ు+చీఱణజూ, ు+ూరాణజూ, ు=ూచీూజూ% మరియు %+జుచీజూ% లలో ఉద్యోగం సాధించారు. ఇలా ఎన్నో సక్సెస్ సందర్భాలను మా ఇన్స్పైర్ ఇండియా అకాడమీ కలిగి ఉంది. ఇలాంటి గొప్ప గొప్ప విజయాలు మా అకాడమీ సొంతం. కావున రాబోయే నోటిఫికేషన్ కి ప్రిపేర్ అవబోయే విద్యార్థులు సరైన కోచింగ్ సెంటర్లను ఎంచుకోవాలని కోరుకుంటున్నాము.

## వాడపల్లి ఏడవారాల భక్తులు విరాళం



**ఆత్రేయపురం అక్టోబర్ 09 సూర్య న్యూస్:** కోనసీమ తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి ఏడువారాల వెంకన్న వెంకటేశ్వర స్వామికి భక్తులు బుధవారంహైదరాబాద్ పట్టణం మధినాగుడ కు చెందిన జయంతి వెంకట సుర్యనారాయణ మూర్తి సురేష్ , రాజ్య లక్ష్మి దంపతులు ఇద్దరూ కలసి సుమారు. 47,500 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ చక్రధర్ దాతలను అభినందించారు. అనంతరం వెంకటేశ్వర స్వామి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

## సరస్వతీ దేవి అవతారాన్ని దర్శించుకున్న

# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ అక్టోబర్ 09 సూర్య న్యూస్** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ మూల నక్షత్రం పర్వదిన రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన సరస్వతీ దేవి అలంకారంలో



ఉన్న జగన్మాతను తన కుమార్తె ఆద్య తో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కెఎస్ రామరావులు ఆలయ అధికారులు, వేద పండితులు శాస్త్రోక్తంగా మేళ తాళాలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ లతో కలిసి దేవాదాయ శాఖ అధికారులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## దసరా ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ అక్టోబర్0 9 సూర్య న్యూస్** తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దనున్న శ్రీ వీరబాబు స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి.





బుధవారం పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆలయాన్ని సందర్శించి సరస్వతి మాత రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా సుజనా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వీరబాబు స్వామి వారి దేవస్థానము అధ్యక్షులు బసవరాజు, సెక్రెటరీ గొంట్ల మోహన్ రావు, ట్రెజరర్ వీరబాబు, కోశాధికారి బచ్చు వెంకటేశ్వరరావు కూటమి నేతలు పాల్గొన్నారు.

## శ్రీ కొండలమ్మ అమ్మవారు


# సరస్వతీ దేవిగా అలంకరణ

### 1200 మంది విద్యార్థులతో ప్రత్యేక పూజలు

### చుట్టుపక్కల ఉన్న గ్రామాలలో నే విద్యార్థులు అమ్మవారిని దర్శించుకున్నారు

**పెడన అక్టోబర్ 09 సూర్య న్యూస్:** మూలా నక్షత్రం రోజున శ్రీ కొండలమ్మ అమ్మవారిని సరస్వతీ దేవి అమ్మవారిగా అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు







తండోపతండాలుగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే ప్రత్యేకమైన పూజలు నిర్వహిస్తూ, భజనలు, కీర్తనలు, పాడుతూ అమ్మవారిని కొనియాడారు. విశేషమైన పూజలో చుట్టుపక్కల గ్రామాల్లోని 1200 మంది విద్యార్థులు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏ కొండలరావు వచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రతి విద్యార్థికి ఒక నోటుబుక్కు, స్కేలు, ఎరేజర్ ,పెన్సిల్ ,పెన్ను తో కూడిన కిట్టును అందజేశారు. భక్తుల సందర్శనతో ఆలయ ప్రాంగణంతో కిటకిటలాడింది. సుదూర ప్రాంతాల నుంచి అనేకమంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి చెంత కోరుకున్న భక్తులకు కొంగుబంగారం లా ప్రతి కోరిక నెరవేరడంతో అమ్మవారికి వేలాది భక్తులు ఉన్నారు. ఈస్ట్ కృష్ణ లో శ్రీ కొండలమ్మ అమ్మవారి కున్న ప్రాచుర్యం చుట్టుపక్కల ఎక్కడా లేదు. అమ్మవారిని దర్శించుకుని కోరికలు కోరుకుంటే నెరవేర్తున్నాయని మొక్కులు చెల్లించుకునే భక్తులు వేల సంఖ్యలో ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకోవడానికి బార్లు తీరుతున్నారు. ఈ క్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. ఎటువంటి అలజడులు జరగకుండా ప్రతిష్టమైనపోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే డయల్ యువర్ ఆర్టీసీ డియం

**కావలి అక్టోబర్ 09 సూర్య న్యూస్** గురువారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీయస్ ఆర్టీసీ , కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు . ప్రజలు ప్రయాణికులు తమ సమస్యలు , సూచనలు 9959225643 నంబర్ కు ఫోన్ చేసి తెలపాలని , వీలైన అన్ని సమస్యలు



వెంటనే పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు . గత డయల్ యువర్ డియం కార్యక్రమాలలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను అన్నింటిని పరిష్కరించమని ఆయన వివరించారు . కావున తమ డిపో పరిధిలోని కావలి , జలదంకి , కలిగిరి , బోగోలు, కొండాపురం , దగదర్తి ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్ట పరచడమే ప్రభుత్వ లక్ష్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డి ఎస్ సి నియామక పత్రాలు అందజేత : శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 09 సూర్య వెలుగు న్యూస్** మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డి ఎస్ సి 2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు లాల్ బహదూర్ స్టేడియంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగమునకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామన్నారు.







వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారులు బాలు, బాలాజీ నాయక్, వెంకన్న, ఆర్ రవి, కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 10 అక్టోబర్, 2024

### రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకువెళ్లి

# గిట్టు బాటు ధర సాధించుకోవాలి

**గోపాలపురం అక్టోబర్09 సూర్య న్యూస్:** ధాన్యం కొనుగోలు లోనాణ్యమైన ధాన్యం తీసుకువెళ్లి గిట్టుబాటు ధర సాధించుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి రాజారావు రైతులకు సూచించారు.






బుధవారం మండలంలోని వెంకటాయపాలెం, చెరుకుమిల్లి గ్రామాలలో వ్యవసాయం, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు పశుసంవర్ధక శాఖ సంబంధించి పశువులకు, మందులు, టీకాలు అందుబాటులో ఉంచాలని, వ్యవసాయ శాఖ సంబంధించి వ్యవసాయంత్ర పరికరాలు, రాయితీపై సూక్ష్మ పోషకాలను సరఫరా చేయాలని, ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యమైన గొనే సంచులను అందుబాటులో ఉంచాలని, తేమశాతంతో రైస్ మిల్ దగ్గర ఇబ్బందులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు విస్తీర్ణంలో తక్కువగా ఈ పంట నమోదు చేయడం వల్ల ధాన్యం అమ్ముకునే సమయంలో ఇబ్బందులు,సర్వే వ్యవస్థను ప్రభుత్వం దృష్టికి తీసుకుని, వాస్తవ సాగు విస్తీర్ణం ప్రకారంగా మరల పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని, వెబ్ ల్యాండ్ లో కూడా పాత డేటా ప్రకారం కృషి చేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ ప్రస్తుత పథకాలు ఏవో.రాజారావు వివరించారు. ఉద్యాన శాఖ పథకాలను ఉద్యాన సహాయకుడు మూర్తి రాజు, పశు సంవర్ధక శాఖా సంబంధించిన పథకాలను ఆ శాఖ గ్రామసహైకుడు సాయి,వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా పథకాలను కొండల రావు, అలాగే సేంద్రియ వ్యవసాయం చేసుకునే రైతుకు కలిగే ప్రయోజనా తక్కువ ఖర్చుతో పురుగులు ఎరువులు మందులను, వాడకుండా ప్రకృతిలో సిద్ధంగా దొరికేటటువంటి వనరులతో కషాయాలు ఏ విధంగా తయారు చేసుకోవాలి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీనివాస్,దుర్గాదేవి తెలిపారు. చిట్యాల లో రైతులకు అందుబాటులో ఈ సేంద్రియ కషాయాలు అమ్మకం కొరకు షాపును ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఏ ఝాన్సీ రాణి రైతులు కాండ్రేగుల సూర్యారావు, బల్ల రవీంద్రనాథ్,రత్నాజీ, ఉండవల్లి గంగాధర శ్రీనివాస్, వివేక్, పడమటి దుర్గారావు, కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బృందం పరిశీలన

**ప్రొద్దుటూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** స్థానిక కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను బుధవారం జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధి బృందం డాక్టర్ ఫ్రాంక్లిన్ డా భార్గవి డా జయశ్రీ బృందం సందర్శించి క్షయ వ్యాధిగ్రస్థులకు అందిస్తున్న మందుల గురించి పరీక్షలు సేవలు గురించి పరిశీలించి వ్యాధి గ్రస్తుల తో మాట్లాడి సలహాలు సూచనలు చేసి సంతృప్తి వ్యక్తపరి చారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ జిల్లా ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ సీ హె చ్ ఓకృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ టీ బి సూపర్ వైజర్స్ హుస్సేన్ బాషా గంగా శ్రీదేవి ఫార్మసీ ఆఫీసర్ శ్రీధర్ ల్యాబ్ టెక్నీసియన్ ప్రసాద్ ఆరోగ్య సిబ్బంది నాగ సుహాసిని అచ్చమ్మ ప్రభావతి పాల్గొన్నారు.



### దేవీ నవరాత్రుల సందర్భంగా విశిష్ట చండీహెూమం నిడదవోలులోని

## గోపవరం శ్రీ గుబ్బాలమ్మ వారి దర్శనం

### చెస్ అకాడమీ, ట్యూషన్ సెంటర్ ను ప్రారంభించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్


**రాజమహేంద్రవరం (సిటీ) అక్టోబర్ 09 సూర్య న్యూస్** చెస్ క్రీడకు ఎంతో ప్రాచుర్యముందని, ఇష్టంతో, దీక్షతో ఆడే ఆటగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెస్ ను అభివర్ణించారు. బుధవారం ఉదయం రాజమహేంద్రవరం జేఎన్ రోడ్డులో చెస్ అకాడమీ మరియు ట్యూషన్ సెంటర్ ను మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ క్రీడాకారులు తమ స్థాయిని, నైపుణ్యాన్ని మేధస్సును పెంచుకునేందుకు ఇది చక్కటి వేదిక అని తెలిపారు. చిన్నారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. అనంతరం శ్రీరాంనగర్ లోని అమ్మవారి ఆలయంలో దేవీ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన విశిష్ట చండీహెూమంలో మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. తర్వాత నిడదవోలులో సమీపంలోని గోపవరం శ్రీ గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. చిన్నారులకు నోట్ బుక్స్, పుస్తకాలు అందజేశారు. రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మంత్రి కాంక్షించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మంత్రి ఆశీర్వచనం అందుకున్నారు.





## మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన హిందూపురం కాన్సిలర్లు

**హిందూపురం అక్టోబర్ 09సూర్య న్యూస్** వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ నుబుధువారం కలిసిన శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురంకు చెందిన నలుగురు కౌన్సిలర్లు కలిసి వారి సాధక బాధకాలు తెలిపారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే హిందూపురం మునిసిపాలిటీలో కౌన్సిలర్లను మభ్యపెట్టి తమ పార్టీలో చేర్చుకుని మునిసిపల్ ఛైర్మన్ స్థానం దక్కించుకునేందుకు కుట్ర పన్నారు. వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్లను భయపెట్టి టీడీపీలో చేర్చుకున్నారు,అనంతరం తప్పు తెలుసుకొని మల్లిఖార్జున, పరుశురాముడు, రహమత్‌బీ, మణిలు తమ తప్పు తెలుసుకుని తిరిగి వైఎస్సార్‌సీపీలో చేరారు.శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీచరణ్, హిందూపురం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక వేణురెడ్డి తో పాటు తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్‌ను కలిసి, అధికార పార్టీ నేతల ప్రలోభాలు, బెదిరింపులకు తామిక తలొగ్గేదిలేదని ఏది ఏమైనా ప్రజల పక్షాన నిలబడి వైఎస్సార్‌సీపీ వెంటే నడుస్తామన్నారు.



# మూడేళ్లుగా అవకతవకలు జరుగుతున్నా ఎందుకు పసిగట్టలేదు...?

### చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును సందర్శించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట అక్టోబర్ 09సూర్య న్యూస్** ఐసీఐసీఐ బ్యాంకుల్లో మూడేళ్లుగా భారీ ఎత్తున గోల్‌మాల్ జరుగుతున్న యాజమాన్యం, ఉన్న తాధికారులు ఎందుకు పసిగట్టలేక పోయారని సూటిగా ప్రశ్నించారు చిలకలూరిపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. జరిగిన అక్రమల్లో స్థానిక బ్రాంచి సిబ్బంది ప్రమేయం కూ డా ఉన్నట్లు కనిపిస్తోందని, సెప్టెంబర్‌లో కూడా డిపాజిట్లు గల్లంతు ఘటనే అందుకు నిదర్శనం అన్నారు. ఇది పూర్తిగా బ్యాంకు వైఫల్యంగానే కనిపిస్తున్న నేపథ్యంలో ఎట్టిపరిస్థితుల్లో బాధితు లు ఎవరికి అన్యాయం జరగడానికి వీల్లేదని స్పష్టం చేశారు. కొన్నిరోజులుగా తీవ్ర వివాదంలో ఉన్న చిలకలూరిపేట ఐసీఐసీఐ బ్యాంకును బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సందర్శించారు. బ్యాంకు మేనేజర్ మోసానికి రోడ్డునపడ్డ బాధితులు, బ్యాంకు సిబ్బంది మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆయన మేనేజర్, గోల్డ్ అప్రైజర్ మోసానికి ఖాతాదారులు బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచ్‌ల్లో అవకతవకలు జరిగాయన్నారు. 3ఏళ్ల క్రితం చిలకలూరిపేట నుంచి బదిలీ అయినా ఈ సెప్టెంబర్ 23న ఒక ఎన్నారైకి సంబంధించిన రూ.10 లక్షలు డిపాజిట్‌ను మా జీ మేనేజర్ తీసుకుని వెళ్లడం విస్మయం కలిగిస్తోందన్నారు. ఎన్ఆర్ఐలతో పాటు పెళ్లిళ్లు, ఇళ్లు, ఇతర అవసరాలకు దాచిపెట్టుకున్న వాళ్లను నమ్మకాన్ని ఇంతగా దెబ్బతీయడం బాధ కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు 100 మంది బాధితులు వచ్చారని, 76 మంది ఫిర్యాదు చేశారని ఆర్ఎం చెప్పారన్నారు. ఇంకా కొందరికి తెలిసుండదని, మీడియాలో చూడనటువంటి వాళ్ళు, ఇంకా తమ డబ్బు, బంగారం భద్రంగా ఉందని అనుకుని ఉంటారని, తెలిసేకొలది రోజురోజుకు బాధితులు బయటకు వస్తున్నారని తెలిపారు. మొత్తం వ్యవహారాన్ని అనుమానం రాకుండా మూడేళ్ల మేనేజ్ చేశారంటే ఈ బ్రాంచ్‌లో కూడా వారికి సహకరించబట్టే సాధ్యమై ఉండొచ్చన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. ఏది ఏమైనా ఆధారాలున్న ప్రతిఒక్కరికీ నగదు చెల్లించమని ఐసీఐసీఐ ఉన్నతాధికారులు చెప్పారని ఆర్ఎం తెలిపారన్నారు. ఆధారాలు లేకుండా ఎవరైతే నగదు ఇచ్చారో వాటిపై కూడా విచారణ జరిపిస్తామని చెప్పారన్నారు. బ్యాంకుపై ఒత్తిడి తెచ్చి వారికి న్యాయం జరిగేలా చేస్తామన్నారు. ఇటువంటి మోసాలు జరిగినప్పుడు చిన్న, సన్న, మధ్య తరగతి ప్రజలు నష్టపోతారని, ఈ డబ్బులు రాకపోతే బండి ముందుకు కదల్లేదు కాబట్టి బ్యాంకు భరించాల్సిన అవసరం ఉందన్నారు. కేసును సీఐడీకి అప్పగించామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో తాను కూడా మాట్లాడతానని చెప్పారు. ఇది తప్పకుండా సీబీఐకి కూడా వెళ్లాల్సిన అవసరం ఉందని, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ఐసీఐసీఐలో జరిగిని మోసాలు, గోల్‌మాల్‌పై విచారణ జరపాలని కోరుతామన్నారు. ఎన్ని కోట్లు మోసం చేశారనేది కొద్దిరోజులుపోతే గాని తెలిసే అవకాశం లేదన్నారు. రూ.వందల కోట్లలో మోసానికి పాల్పడినట్లు తనకున్న సమాచారాన్ని బట్టి చెబుతున్నానన్నారు. ఏదీ ఏమైనా బాధితులందరికీ ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగే వరకు వారి పక్షాన తెదేపా ప్రభుత్వం అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని సూచించారు.



### నదికైరవాడి గ్రామంలో

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

**నందవరం అక్టోబర్ 09 సూర్య న్యూస్** రైతుల పొలాల సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమమన్ని నిర్వహిస్తున్నారని, నందవరం మండలం ఐటీడీపీ అధ్యక్షులు వీరేష్ అన్నారు. బుధవారం నందవరం మండలం నదికైరవాడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో కలసి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు పంటలు వేసుకుని మొదలు పంట నూర్పులు చేసేంతవరకు ఎప్పటికప్పుడు స్థానిక వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొని అధిక దిగుబడులు సాధించేందుకు అవకాశం ఉంటుందని వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోని రైతులు రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల పై దఅష్టి సారించాలని తద్వారా వేసిన పంటలలో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడి సాధించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.రైతులంతా ప్రకృతి వ్యవసాయానికి ఎక్కువ ప్రాదాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.



### రాయపేట లో రాష్ట్ర స్తాయి ఎడ్లబండి

## పరుగుపందెం పోటీల

### ప్రారంభించిన మాజి రాష్ట్ర ఉపాధి హామి కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని

**అల్లూరు అక్టోబరు09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని రాయపేట గ్రామంలో రాష్ట్ర స్తాయి ఎడ్లబండ్ల పరుగు పందెం పోటీలను రాష్ట్ర ఉపాధిహామి మాజీ కౌన్సిల్ మెంబరు కట్టిపల్లి భవాని ప్రారంభించారు. ఈ సందర్భంగా కట్టిపల్లి భవాని మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయకంగా జరిగే ఇలాంటి కార్యక్రమాలను పోత్సాహించి రైతులను ఉత్సాహ పరచడం మనందరి బాధ్యతని ఇలాంటి ఉల్లాసవంతమైన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రాయపేట కమిటి యూత్ ని అభినందిస్తున్నాన్నారు.పోటీలో గెలుపొందిన రైతులను అభినందించారు.ఈ కార్యక్రమములో పప్పు సుధాకర్,గోల్ల నరసింహం,అమారి శ్రీకాంత్ దాసరి వేమ నారాయణ కమిటి మెంబర్లు గోల్ల మురళి గోల్ల శీనయ్య అమారి రాజశేఖర్ గోల్ల శ్రీనివాసులు గోల్ల ప్రశాంత్ చంతాటి సందీప్ తదితరులు పోల్గొన్నారు.





### మునేరు వరదలకు నష్టపోయిన గుత్తేదారులను

## ఆదుకోవాలని విజ్ఞప్తి

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్09 సూర్య న్యూస్** ఎన్టీ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి దేవాలయ చరిత్రలో ఈ ఏడాది సెప్టెంబర్ మొదటి వారంలో వచ్చిన వరద రికార్డు స్థాయిలో గుత్తేదారులను తీవ్రంగా నష్టపరిచింది మునేరు అమ్మవారి దేవాలయం చుట్టూ ఉన్న దుకాణాలన్ని వరద నీటిలో పూర్తిగా మునిగిపోయాయ అయితే ప్రభుత్వం నష్టపోయిన వ్యాపారులకు ఎటువంటి నష్టపరిహారం కానీ ఇతర సౌకర్యాలు కానీ కల్పించకపోవడంతో వ్యాపారులు లబోదిబోమంటున్నారు. గతంలో మునేటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నష్టపోయిన వ్యాపారులకు దేవస్థానం ఆర్థిక సహాయం అందజేయడమే కాక ఒక ఏడాది పాటు అద్దెల వసూళ్లను రద్దు చేసింది దీనివలన తిరుపతమ్మ తల్లిని నమ్ముకున్న వ్యాపారులు తిరిగి తమ వ్యాపారం కొనసాగించగలిగారు 2017 మరియు 2018 సంవత్సరంలో మునేరులో అగ్నిప్రమాదం వల్ల నష్టపోయినవా పాట దారులకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల నష్టపరిహారాన్ని అప్పటి శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అందజేశారు అలానే 2020 మరియు 2021 వ సంవత్సరంలో వచ్చిన కరోనా కారణంగా నష్టపోయిన పాటదారులకు ఒక సంవత్సరం పాటు కాలపరిమితిని పెంచేందుకు అప్పటి ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కృషి చేశారు. ఈ ఏడాది జనవరిలో ఏర్పడిన అగ్ని ప్రమాదం వలన 20 షాపులకు ఒక్కొక్క షాపుకు పదివేలు చొప్పున ఆర్థిక సాయం అందజేయ డంతో పాటు ఒక ఏడాది పాటు ఎటువంటి రుసుము చెల్లించకుండా వ్యాపారాలు నిర్వహిం చుకునేందుకు దేవాదాయ శాఖ ఉన్నత అధికారులతో మాట్లాడి కాల పరిమితిని పెంచే విధంగా అప్పటి ఎమ్మెల్యే ఉదయభాను కృషి చేశారు. విచిత్రం ఏమిటంటే ఒక శతాబ్దం కు పైగా రాని వరద మునేరు కు వచ్చి షాపులన్నీ మునిగిపోయి షాపులలో ఉన్న సరుకులు అన్ని వరదల కొట్టుకుపోయినప్పటికీ ప్రభుత్వం గానీ దేవస్థాన కమిటీ గాని స్పందించకపోవడం చాలా దురదృష్టం గతంలో జరిగిన పలు సంఘటనలో జగ్గయ్యపేట శాసనసభ్యులు కలుగజే సుకొని గుత్తేదారులుకు న్యాయం చేశారు ప్రస్తుతం గత నెల మొదటి వారంలో వచ్చిన వరద కు నష్టపోయిన వ్యాపారులకు ప్రభుత్వం గానీ దేవాలయ కమిటీ గాని స్థానిక శాసనసభ్యులు గాని స్పందించకపోవటం శోచనేయంగా ఉంది రోజువారీ వ్యాపారంతో బతికే తిరుపతమ్మ తల్లి దేవాలయం దగ్గర ఉన్న వ్యాపారులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి అద్దె వసూళ్లను ఒక సంవత్సరం పాటు రద్దు చేయాల్సిందిగా వ్యాపారులు ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య కూడా నష్టపోయిన గుత్తేదారులను ఆదుకునే విధంగా శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ద్వారా దేవాదాయ శాఖ మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి మరియు కమిషనర్ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లి గుత్తి దారులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.




## విప్లవ వీరుడు చేగువేరా 57వ వర్ధంతి సందర్భంగా చేగువేరా కు ఘన నివాళి

**దేవనకొండ అక్టోబర్ 09సూర్య న్యూస్** పెట్టుబడిదారీ వ్యవస్థ అంతం కోసం పోరాటం నిర్వహించిన యోధుడు చేగువేరా అని సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.రవికుమార్, ఎమ్. రామాంజనేయులు లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండల కేంద్రమైన దేవనకొండ నందు చేగువేరా 57వ వర్ధంతి కార్యక్రమాన్ని ఏఐవైఎఫ్ - ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ఏర్నెస్టో"చే" గువేరా చే - %+బవఝుతీు% జూన్ 14 -1928 జన్మించాడని, అక్టోబరు 9, 1967 చే గువేరా మరణించాడని తెలిపారు. ఈయన ఒక అర్జెంటినా మార్క్సిస్ట్ విప్లవకారుడు, వైద్యుడు, రచయిత, మేధావి, గెరిల్లా నాయకుడు, సైనిక సిద్ధాంతకుడు, క్యూబన్ విప్లవములో ప్రముఖవ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన మరణించిన తరువాత, అతడి విలక్షణ శైలి కలిగిన ముఖాకృతి ప్రపంచవ్యాప్తంగా విప్లవభావాల సంస్కృతికి ప్రపంచ చిహ్నంగా మారిందని తెలిపారు. యుక్తవయసులో మెడికల్ విద్యార్థిగా ఉన్న గువేరా లాటిన్ అమెరికా అంతా పర్యటించారు. అక్కడ ఉన్న బీదరికం చూసి పరివర్తన చెందారని, ఈ పర్యటనలలో అతని పరిశీలనలతో దేశంలో దృఢంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలసవాదం, సామ్రాజ్యవాద ఫలితమేనని తుదినిర్ణయానికి వచ్చారని గుర్తు చేశారు.గువేరా మంచిగా, చెడుగా కీరించబడ్డాడని, అసంఖ్యాకంగా వ్రాయబడిన జీవితచరిత్రలు, జ్ఞాపకాలు, వ్యాసాలు, డాక్యుమెంటరీలు, పాటలు, చిత్రాలలో భిన్న దృష్టి కోణాలలో ధ్రువీకరించబడ్డారని తెలిపారు. టైం మగజైన్ 20వ శతాబ్దపు 100మంది అతిప్రభావవంతమైన వ్యక్తులలో ఒకరిగా ఆయనను పేర్కొందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజీవ్, రాజశేఖర్, కిషోర్, నరేష్, గంగన్న, హరీష్, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కట్టుకున్న భర్తే కాలయముడు

**సాగర్ ఎడమ కాలువలో తోసేసి ప్రమాదకరంగా చిత్రీకరించిన ఘటన:డిఎస్పి రాజశేఖర్ రాజు**

**మిర్యాలగూడ టౌన్ అక్టోబర్ 09సూర్య న్యూస్ :** మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి సాగర్ ఎడమ కాలువలో రావువారిగూడెం అంగన్వాడీ టీచర్ పడి మృతి



చెందడం తెలిసిందే.ఈ మృతి పై పలు అనుమానాలు రేకెత్తాయి.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కట్టుకున్న భర్తను నిలదీయగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు తెలిపిన వివరాల ప్రకారం రావువారిగూడెం గ్రామానికి చెందిన పేరబోయిన సైదులు సుమారుగా 16 సంవత్సరాల క్రితం మిర్యాలగూడకు చెందిన కుమ్మరి అనూష అనే అమ్మాయిని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నాడు.వారికి ఒక కొడుకు,ఒక కూతురు సంతానం కలిగినారు.అనూష ప్రస్తుతం రావువారిగూడెంలో అంగన్వాడీ టీచర్ గా పనిచేయుచు కామేపల్లి అంగన్వాడి సెంటర్ కు ఇన్చార్జి కూడా పనిచేయుచున్నది. ఆమె భర్త సైదులు గత కొన్ని రోజులుగా ఆమెను అనుమానిస్తూ పలుమార్లు ఆమెను కులం పేరుతో తిడుతూ,కొడుతూ, వేధించాడు.ఈ విషయంలో ఆమె కుటుంబ సభ్యులు పెద్దమనుషులతో కూడా పలుమార్లు పంచాయతీలు కూడా చేసి అతనికి హెచ్చరించి చెప్పినప్పటికీ అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు.ఆమె పై అనుమానంతో ఒక పథకం ప్రకారం ఈనెల 5వ తేదీన సాయంత్రం చీకటి పడే సమయంలో అతడు ఆమెను కామేపల్లి నుండి తన బండి పై ఎక్కించుకొని గొడవలు పడుతూ వస్తున్న క్రమంలో రావులపెంట గ్రామ శివారులోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ బ్రిడ్జి వద్దకు తీసుకొని పోయి అక్కడ బండి ఆపి ఆమెను చెంపపై కొట్టి బలవంతంగా కాలువలోనికి నెట్టివేసి చంపి ఎవ్వరికీ తనపై అనుమానం రాకుండా తన బండిని కూడా తానే కాలువలో పడవేసి అనంతరం అతడు కాలువలోకి దూకి ఈదుకుంటూ బయటకు వచ్చి ప్రమాదషవత్తు కాలువల్లో పడి చనిపోయినట్లు నమ్మించే యత్నం చేసినాడు. మృతురాలి శవం పొనుగోడు రిజర్వాయర్ పక్కన గల చిన్న చెరువులో తేలినదిఅన్నారు. ఇట్టి కేసును నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో మిర్యాలగూడ రూలర్ సిఐ వీరబాబు,వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు,మాడుగుల పల్లి ఎస్సై కృష్ణయ్య,వారి సిబ్బంది చాకచక్యంగా కేసును చేదించి నేరస్తుని అరెస్టు చేశామని పేర్కొన్నారు.

# మహానంది లో డి ఎఫ్ ఓ పూజలు

**మహానంది అక్టోబర్ 09 సూర్య న్యూస్** మహానంది పుణ్యక్షేత్రంలో నంద్యాల జిల్లా అటవీశాఖ అధికారి నాగ మునీశ్వరి పూజలు నిర్వహించారు. బుధవారం స్వామివారి



దర్శనానికి వచ్చిన ఆమెకు టెంపుల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి స్వాగతం పలికారు.అనంతరం శ్రీకామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యాగశాలలో వేదపండితులు శాంతారామ్ బట్ వేదమంత్రోత్సరణ మధ్య ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.డి ఎఫ్ ఓ వెంట ఎఫ్ ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, ఎఫ్ ఎస్ ఓ విజయ భాస్కర రెడ్డి, తదితరులు ఉన్నారు.

### వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడమే

# ప్రభత్వ లక్ష్యం

**రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారులు**

**దుత్తలూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండలవ్యవసాయ అధికారి వెంకట సుబ్బారెడ్డి, జిల్లా ఆత్మ పిడి శివనారాయణ,డాక్టర్ సురేఖ దేవి శాస్త్రవేత్త వ్యవసాయాన్ని లాభసాటి



చేసి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ప్రభుత్వ లక్ష్యమని దుత్తలూరు మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా తెడ్డు పాడు,దుత్తలూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఆత్మ పిడి శివనారాయణ, శాస్త్ర వేత్త డాక్టర్ సురేఖ దేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఆత్మ పిడి శివనరాయణ మాట్లాడుతూ, రైతులకు వరి పైరులో నారు మడి నుండి సస్య రక్షణ చర్యలు నీటి యాజమాన్యం, ఎరువుల యాజమాన్యం గురించి , వరిలో కాలి బాటలు తీయడం వల్ల కలిగే లాభాలు గురించి వివరించారు. అలాగే మెట్ట ప్రాంతంలో శనగకు పత్యామ్యంగా జొన్న, మొక్కజొన్న, చిరు ధాన్యాలు సాగు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా రసాయనాలు, పురుగుమందులు వినియోగం తగ్గించాలని సూచించారు. తక్కువ మోతాదులోనే పంటలకు రసాయన ఎరువులు వాడాలని, తద్వారా పెట్టుబడి వ్యయం తగ్గుతుండడంతో పాటు వరి నాణ్యత పెరు గుతుందని తెలిపారు. రైతులకు సాగు ఖర్చులు తగ్గించి నాణ్యమైన దిగుబడి పెంపే లక్ష్యంగా పొలం పిలుస్తోంది అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, దారప నేని చెన్నకేశవలు, కాగొల్లు రామకృష్ణ, కొండ్రాజు మాల్యాద్రి, చిన్నయ్య, పిల్లకొండయ్య, యేసు, రాజమోహన్, జీవన్, వ్యవసాయ సిబ్బంది, ఎఈఓ సుధీర్ , ఈఎవి కేశవ, ఫజీయా బేగం, వెటర్నరీ అసిస్టెంట్ భాస్కర్ , వ్యవసాయ అనుబంధ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కోటి గ్రామంలో 506 కేజీల పిడిఎస్ రైస్ పట్టివేత








**తూర్పుగోదావరి /కోరుకొండ అక్టోబర్ 09 సూర్య న్యూస్:-** కోరుకొండ మండలం కోటి గ్రామంలో పిడిఎస్ రైసును అధికారులు పట్టుకున్నారు. వివరాల్లోకెళ్తే వచ్చిన సమాచారం మేరకు అడపా సత్యనారాయణ ఇంటి వద్ద ఉన్నటువంటి 506 కేజీల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎమ్మెస్ ఓ సునీత ఏఎస్ఐ రంగారావులు సంయుక్తంగా దాడి చేసి పిడిఎస్ రైస్ ను సీజ్ చేశారు. కాగా ఇటీవల కోరుకొండ మండలంలో పిడిఎస్ రైస్ కొనుగోలు అధికంగా జరుగుతుంది. పలు రైస్ మిల్లులకు పిడిఎస్ రవాణా భారీగా ఉంది. అధికారుల అరకొర దాడులతో పిడి ఎస్ రైస్ అక్రమ రవాణా అడ్డుకోలేమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఒకవైపు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పిడిఎస్ రైస్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ క్రింది స్థాయి అధికారులు తూ తూ మంత్రంగా వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### వాలంటీర్ వ్యవస్థను కొనసాగించాలి,

# పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

**ఎన్నికల హామీ మేరకు వాలంటీర్ల వేతనం పదివేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి**

**రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వారిని కూడా కొనసాగించాలి..ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ ఏఐవైఎఫ్ అనుబంధం వినతి**

**దేవనకొండ అక్టోబర్ 09సూర్య న్యూస్** రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను కొనసాగించాలని, వారి పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఎన్నికల హామీ మేరకు వాలంటీర్ల వేతనం పదివేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ వాలంటీర్ అసోసియేషన్ నాయకులు రవికుమార్, భాస్కర్, గంగన్న, రాజీవ్, కిషోర్, రాజశేఖర్, ప్రసాద్,హరి తదితరులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏపీ వాలంటీర్స్ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం) ఆధ్వర్యంలో మండలంలోని వాలంటీర్లు ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు గారు వాలంటీర్లు ఆందోళన చెందొద్దని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి పదివేల రూపాయల గౌరవ వేతన%శీ% ఇస్తామని హామీ ఇచ్చి తీరా అధికారం చేపట్టి నాలుగు నెలలు గడుస్తు ఉన్నకూడా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2 లక్షల 60 వేల మంది వాలంటీర్స్ గురించి ఇంతవరకు మాట్లాడకపోవడం శోచనీయమన్నారు. గత ప్రభుత్వం హాయంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య



వారధిగా వాలంటీర్లు పనిచేశారని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా కరోనా సమయంలో కొంతమంది ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు సైతం బయటకు రాని తరుణంలో వాలంటీర్స్ ప్రజలకు సేవలు అందించారని వారు తెలిపారు. ఇలా ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన వాలంటీర్స్ గురించి రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. 2 లక్షల 60 వేల మంది వాలంటీర్లు తీవ్ర ఒత్తిడిలో ఉద్యోగం ఉంటుందా పోతుందా అనే భయాందోళనలో జీవితం వెల్లదిస్తూ కుటుంబానికి భారంగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తంచేశారు. కావున యుద్ధ ప్రతిపాదికన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వాలంటీర్స్ పెండింగ్ బకాయిలు చెల్లించడంతో పాటు వాలంటీర్స్ ను విధుల్లోకి తీసుకొని, పదివేల రూపాయలు వేతనం చెల్లించి వారి అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర వాలంటీర్ అసోసియేషన్ (ఏఐవైఎఫ్ అనుబంధం ) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వలంటీర్ల సమస్య పరిష్కారం చేసేంతవరకు మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి నాగమ్మ, మరియు ఈఓపిఆర్డి సూర్యనారాయణ కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం.నరసరావు, చెన్నకేశవ, హరీష్, రమేష్, రాజ్ కుమార్, సలీం, రంగస్వామి, నరేష్ తదితర వాలంటరీలు పాల్గొన్నారు.

### బన్ని ఉత్సవంలో పటిష్ట బందోబస్తుతో పాటు

# సకల ఏర్పాట్లు







**హొళగుంద అక్టోబర్ 09 సూర్య న్యూస్:** బన్ని ఉత్సవాల కోసం జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్, హొలగుంద ఎస్సై బాల నరసింహులు, ఇన్చార్జ్ తాసిల్దారు నిజాముద్దీన్, అలాగే హొళగుంద మేజర్ గ్రామపంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్లు బన్నీ ఉత్సవ ఏర్పాట్ల కోసం ఇప్పటికే పారిశుద్ధ్యం, శానిటేషన్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను ముమ్మరంగా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఆలూరు సిఐ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ దసరా బన్నీ ఉత్సవాల కోసం బందోబస్తు తోపాటు చుట్టుపక్కల గ్రామాలలో ఇప్పటికే నాటుసారా అక్రమం మద్యం రవాణాపై గట్టి నిఘాను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మేజర్ పంచాయతీ హొల్గుంద సర్పంచ్ చలువాది రంగమ్మ, మరియు ఆమె తనయుడు చలువాది పంపాపతిలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దేవరగట్టు ప్రాంతంలో పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్యపు కార్యక్రమాలను చేపట్టామన్నారు. అలాగే 100కు పైగా లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మరి ఇతర అవసరం ఉన్నా కూడా తమ సిబ్బందితో కలిసి వాటిని పూర్తి చేసేందుకు ముందు ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# రహదారికి గ్రావెల్ తో మరమ్మత్తులు

**ఆలూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్:** నియోజకవర్గం లో ప్రధాన రహదారికి గ్రావెల్ వేసి తాత్కాలిక మరణిత్తులు చేపట్టినట్లు సర్పంచ్ అరుణాదేవి మరియు జిల్లా తెదేపా అధికార






ప్రతినిధి బెంగళూరు కిషోర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ ఆలూరు గ్రామపంచాయతీ లోని ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం ఎదురుగా ఉన్నటువంటి ప్రధాన రహదారి గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండటంతో దసరా సందర్భంగా ఈ అవసరాన్ని గుర్తించి పంచాయతీ తరపున ప్రత్యేకంగా గుంతల మయమైన రహదారికి గ్రావెల్ వేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేసినట్లు వారు పేర్కొన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సైతం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రభుత్వం అండదండలతో ఆలూరు పంచాయతీలో ఏర్పడిన సమస్యలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపడతామన్నారు.

### వెంకన్న ని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు

# నాగా సీతారాములు

**సుజాతనగర్ అక్టోబర్ 09సూర్య న్యూస్** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలపూడి వెంకన్న నీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.వీరితోపాటుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, భాగం మోహన్ రావు, ఏలూరి వెంకట నారాయణ, గాజుల సీతారాములు తదితరులు ఉన్నారు.

### జననేత జక్కంపూడి చిరస్మరణీయులు స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావుకు

# డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఘన నివాళి


**తాళ్ళపూడి అక్టోబర్ 09 సూర్య న్యూస్ :** స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు చిరస్మరణీయులని ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని ప్రజా సమస్యల



పరిష్కారానికి కృషి చేసినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి అని వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్రావు 13వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక కంబాలచెరువు జంక్షన్ వద్ద జక్కంపూడి రామ్మోహన్రావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.జక్కంపూడి రామ్మోహన్రావు తనయులు, యువ నాయకులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు జక్కంపూడి రాజా, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్సిపి తూర్పుగోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ,మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జక్కంపూడి రామ్మోహనరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జక్కంపూడి రామ్మోహన్రావు నిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ జన నేతగా చిరస్మరణీయులు అన్నారు. నిత్యం ప్రజలతో ఉండే జక్కంపూడి రామ్మోహన్రావు పోరాట యోధుడిగా ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, ఆయన మార్గం అనుసరణీయమని పేద ప్రజల అభివృద్ధి కోసం ఆయన చూపిన బాటలో నడవాలని ఘన నివాళులర్పించారు.

# ఘనంగా కాన్సిరామ్ వర్ధంతి వేడుకలు

**హిందూపురం అక్టోబర్ 09సూర్య న్యూస్** బహుజన సమాజ్ పార్టీ హిందూపురం నియోజకవర్గం శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిఎస్పీ పార్టీ కార్యాలయంలోబుధువారం బిఎస్పీ



వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యవర్ కాన్షీరాం గారి 18 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ఘనంగావర్ధంతి జరుపు కొన్నారు. నాయకులు మాట్లాడుతూ బిఎస్పీ ని 1984 వ సంవత్సరం ఏప్రిల్ 14 వ తేదీన బిఎస్పీ ని స్థాపించి దేశంలో నే అతి పెద్ద రాష్ట్ర మైన ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర నికి బేహన్ కుమారి మాయావతి గారిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి ని చేసిన ఘనత మాన్యవర్ కాన్షీరాం గారి ది అన్నారు.బహుజన సమాజ్ పార్టీ సిద్ధాంతం మహనీయుల ఆశయాలు తో నిర్మితమైనదని మహనీయుల ఆశయ సాధనకు పనిచేసే ఏకైక పార్టీ బిఎస్పీ అని నాయకులు దాసరి ఈశ్వరయ్య, ఎమ్మెల్ నారాయణ, స్టూడియో గంగాధర్, హుస్సేన్ ఖాన్,బాబు రామాంజనేయులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్త దానం

**ప్రొద్దుటూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** పట్టణం లో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్ రాజ్ఆధ్వర్యంలో 57వ చేగువేరా వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి రక్త నిది కేంద్రం లో యువకులు రక్తదానం చేయడం జరిగింది.చిత్రపటానికి ఘనంగా పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ కనిపిస్తున్న ఈ బొమ్మను ఎన్నో సినిమాల్లో చూశాం చాలామంది టీషర్టులపై చూశాం కానీ సినిమాలు చూసినవాళ్ల లో ఈ బొమ్మతో ఉన్న టీషర్టులు వేసుకున్నవారిలో ఎంతమందికి ఇతని గురించి తెలుసు?..చేగువేరా ఏ దేశానికి చెందిన విప్లవ యోధుడు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడం కష్టమే. ఎందుకంటే చే..ఒక ప్రాంతానికో, ఒక దేశానికో పరిమితమైన వ్యక్తి కాదు. యావత్ ప్రపంచానికి కొత్త శక్తినిచ్చిన నేత ప్రపంచంలో ఎవరికి, ఎప్పుడు, ఎక్కడ ఏ అన్యాయం జరిగినా స్పందించాలని యువతకు దిశానిర్దేశం చేసి, ఆచరించి చూపించిన మార్గదర్శి వైద్యవిద్యార్థిగా వున్నప్పుడే లాటిన్ అమెరికా మొత్తం పర్యటించాలని అతని మనసులో కోరిక కలిగింది.ఆ కోరిక బలంగా నాటుకుపోయింది. స్నేహితుడు ఆల్బర్టో గ్రనడోతో కలసి తన పాత మోటారు సైకిలుపై లాటిన్ అమెరికా మొత్తం చుట్టి రావాలనుకున్నాడు.ఆ ప్రయాణమే ఆయన జీవితాన్ని మార్చేస్తుందని కనీసం చే కూడా ఊహించలేదు. ఆ ప్రయాణం మొదలు పెట్టాక దారి మధ్యలో ఎన్నో అనుభవాలు ఎదురయ్యాయి.వలస సామ్రాజ్యవాదుల పాలనలో మగ్గిపోతూ కనీస అవసరాలైన తిండి, గూడు లేక



ప్రజలు పడుతున్న ఇబ్బందులు, బానిస బతుకులు సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న కోట్లాది ప్రజల బాధలను ఆకలిచావులను కళ్లారా చూశాడు.అప్పుడే లాటిన్ అమెరికాలోని బానిసల జీవితాలలో వెలుగులు నింపాలని నిర్ణయించుకున్నాడు. ఈ కార్యక్రమంలో రామకృష్టన్ ,నవీన్,శీను ,బాబుతదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నోటిఫికేషన్-2 ఫిట్టర్ అభ్యర్థుల్లో తీవ్ర నిరాశ

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 09 సూర్య న్యూస్** సింగరేణిలో నోటిఫికేషన్ -2 ఫిట్టర్ ట్రైనీ ఉద్యోగాలలో అభ్యర్థులకు నామమాత్రపు పోస్టులు ఇచ్చారని అభ్యర్థులు




వాపోతున్నారు, గతంలో ఎన్నడు లేనివిధంగా కేవలం 47 పోస్టు ఇవ్వడంతో అభ్యర్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ అవసరాల దృశ్యా టెక్నికల్ పోస్ట్ ఫిట్టర్ కు కంపెనీ వ్యాప్తంగా ఎక్కువ ఖాళీలు ఉన్నపటికి కేవలం 47 పోస్టు ఇవ్వటం ఏమిటని ఇది కేవలం నామమాత్రపు నోటిఫికేషన్ అని అంటున్నారు. గత సంవత్సరం మణుగూరు ఏరియా నుంచి 15 మంది, మందమర్రి ఏరియా నుంచి 15 మంది ఫిట్టర్లను రామగుండం ఏరియాకు బదిలీ చేశారు. కాగా గత ప్రభుత్వం రాజకీయ నాయకులు ఒత్తిళ్ల వల్ల మణుగూరు ఏరియా ఫిట్టర్ల బదిలీ ఆపేయగా, తిరిగి మళ్ళి 15 మంది ఫిట్టర్లను మణుగూరు ఏరియా నుంచి గత నెలలో కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేసారు. మణుగూరు ఏరియాలో ఫిట్టర్ల కొరత వున్నప్పటికి కొత్తగూడెం బదిలీ చేయడంతో కార్మికులు తీవ్ర నిరాశకు గురి అవుతున్నారు. మణుగూరు ఏరియాలో ఫిట్టర్లు లేకుండా కొన్ని సార్లు షిఫ్టు నడుస్తున్నట్లు తెలుస్తోంది. 15 మంది ఫిట్టర్లలో కొంతమంది కొత్తగూడెం ఏరియాలో రిపోర్ట్ చేసినప్పటికి మరికొందరు మస్టర్ లాక్ అవ్వడంతో దిక్కు తోచని స్థితిలో రాజకీయ నాయకులు యూనియన్ నాయకుల చుట్టు తిరుగుతున్నట్లు సమాచారం. ఇంతలా కొరత ఉన్న నేపథ్యంలో ఇప్పటికైనా ఫిట్టర్ల పోస్ట్ ల సంఖ్య పెంచాలని సింగరేణి %ఎడఎం% బలరాం, ఉపముఖ్యమంత్రి భట్టివికమార్క అభ్యర్థులు కోరుతున్నారు. కంపెనీ ఫిట్టర్లు కొరత తో కంపెనీకి నష్టం జరగకుండా ఎక్కువ సంక్యలో రిక్రూట్ చేసుకోవాలని సింగరేణి ఫిట్టర్లు కోరుతున్నారు. ఇప్పటకి కంపెనీ ఎంపిక చేసిన ఫిట్టర్ ఎంపిక జాబితా పెట్టడానికి సమయం ఉంది కాబట్టి కంపెనీ పునరాలోచన చేసి కంపెనీకి అభ్యర్థులకు నష్టం జరగకుండా చూస్తారని ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు.

### వెంకటేష్ మృతదేహానికినివాళులు అర్పించిన

## ఎంపి బి కే పార్థసారథి



**గోరంట్ల అక్టోబర్ 09 సూర్య న్యూస్** పట్టణ మాజీ వార్డ్ మెంబర్ నార్సింపల్లి పసుపులేటి శ్రీనివాసులు తండ్రి వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకొన్న హిందూపురం పార్లమెంటు ఎంపి బి కే పార్థసారథి మాజీ వార్డ్ మెంబర్ శ్రీనివాసులుఇంటికి వెళ్లి వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల కోసం కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు

**ప్రొద్దుటూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** స్థానిక గోపవరం పంచాయతీ లో యానాది కాలనీ పొట్టిపాడు రోడ్ నందు శ్రీ రాధాకృష్ణ టైలరింగ్ విజయలక్ష్మి దేవి ఆధ్వర్యంలో గత




30 సంత్సరాలు గా ప్రొద్దుటూరు నియోజకవర్గం లో వాసుదేవపురం మరియు ప్రొద్దుటూరు టౌన్ సరస్వతి విద్యమందిరం లో, సూపర్ బజార్లో, నెహ్రూ వీధి లో సుమారుగా గత 30 సంత్సరాలు గా అనేకమంది మహిళలు కు కుట్టుమిషన్ నేర్పించి వారికీ ఉపాధి కల్పించిడం జరుగుతుంది. అంతే కాకుండా కొత్తగా పొట్టిపాడు యానాది కాలనీలో మహిళలు అభివృద్ధి చెందాలని బుధవారం నూతనంగా భవనం తీసుకోని మహిళలుకు కుట్టుమిషన్ నేర్పించడమే కాకుండా అనేకమైన ఏంబ్రాయిడింగ్, మరియు చీరలు పై అల్లకం నేర్పిచబడును మహిళలు నేర్చుకోవాలని నేను ఆశిస్తున్నాను.

### ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్లో తొలిసారి జరిగిన

## ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం

**కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ ప్రెసిడెంట్ మరియు రూరల్ ఇంచార్జ్ బాలేపల్లి మురళీధర్**

**రాజమహేంద్రవరం అక్టోబర్ 09సూర్య న్యూస్:** ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్ముకశ్మీర్?లో తొలిసారి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి నేషనల్ కాన్ఫరెన్స్



విజయం సాధించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి సిటీ ప్రెసిడెంట్ మరియు రూరల్ ఇంచార్జ్ బాలేపల్లి మురళీధర్ హర్షం వ్యక్తం చేశారు. ఓటర్లను మభ్యపెట్టేందుకు బీజేపీ వివిధ ఉచిత హామీలు ప్రకటించినప్పటికీ ప్రజలు నమ్మలేదన్నారు. జమ్మూ కాశ్మీర్ పూర్తి స్థాయి రాష్ట్ర హెూదా సాధనకు కృషి చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా నెరవేరుస్తుందన్నారు. హర్యానా రాష్ట్రంలో స్వల్ప తేడాతో అధికారం చేపట్టలేక పోయినప్పటికీ అక్కడి ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి బలమైన మద్దతు ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. త్వరలోనే విభజించి పాలించాలనే బిజెపి కుట్రపూరిత ఆలోచనలను దేశ ప్రజలంతా తిప్పి కొడతారన్నారు. కచ్చితంగా రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలం పుంజుకుని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలు చేపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు మిత్ర పక్షాలతరపున ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించన పౌరసరఫరాల శాఖ మంత్రి



**కొవ్వూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని కాపవరం గ్రామంలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అధ్యక్షతన రైతు భరోసా కేంద్రం ప్రారంభించిన పౌరసరఫరాలశాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమంలో కూటమి శాసనసభ్యులు, అధికారులు, ఎన్డీఏ నాయకులూ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

### కనక దుర్గమ్మ అమ్మ వారికి పట్టువస్త్రాలు సమర్పించిన....

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**విజయవాడ అక్టోబర్ 09 సూర్య న్యూస్** ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న కనకదుర్గమ్మను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సతీ సమేతంగా కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు.సతీమణి నారా భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్తో కలిసి అమ్మవారి దర్శనం చేసుకున్నారు.దుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు.సమర్పించారు.శరన్నవరాత్రుల ఉత్సవాలలో విశిష్టమైన అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతి దేవి అలంకరణ లో ఉన్న కనక దుర్గ అమ్మవారికి ప్రభుత్వం తరపున సంప్రదాయంగా పట్టు వస్త్రాలను సమర్పించేందుకుగాను వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కు రాజగోపురం వద్ద ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుబొట్ల శివప్రసాద్ శర్మ పరివేష్టం నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళ వాయిద్యాలతో అంతరాలయానికి తోడ్కొని వెళ్లారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం అందించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలను,చిత్ర పటాన్ని అందజేశారు.అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లోని దుర్గమ్మ భక్తులందరికీ నమస్కారం. అత్యంత విశిష్టమైన అమ్మవారి జన్మ నక్షత్రమైన.మూలా నక్షత్రం రోజున అమ్మవారిని దర్శించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. దుర్గమ్మపైన ఉండే భక్తిభావంతో పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి వస్తున్నారు. ఒక్కోసారి లక్షమందికి పైగా భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకుంటున్నారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా మనం దసరా పండగ జరుపుకుంటున్నాం. మంచిని ప్రోత్సహించి రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిచేలా చూడాలని అమ్మవారికి ప్రార్థనలు చేశాను. భక్తులపరంగా ఆదాయం పరంగా ఇలా ప్రతి విషయంలోనో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తర్వాత దుర్గమ్మ ఆలయం పెద్దదిగా విశిష్టతను కలిగి ఉంది. ఒకసారి దుర్గమ్మను దర్శనం చేసుకుంటే విజయానికి ఎలాంటి ఢోకా ఉండదనేది భక్తుల విశ్వాసం. ఎన్ని దుష్టశక్తులు వచ్చినా ఆ దుర్గమ్మ చూసుకుంటుందనే నమ్మకం, విశ్వాసం భక్తులకు ఉంది.దేవాలయాల్లో పవిత్రత కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ఈ స్ఫూర్తిని పెంచే విధంగా ముందుకెళ్లాలి. దసరా శరన్నవరాత్రులు సందర్భంగా సేవా కమిటీలు సేవలందిస్తున్నాయి. గతంలో ఉత్సవ కమిటీలు ఉండేవి. ఇప్పుడులి సేవా కమిటీలు భక్తులకు సేవలు అందిస్తున్నాయి. ఇది స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం. దేవాలయాలకు వచ్చే ప్రతి వ్యక్తి దేవునిపై భక్తిభావంతో రావాలి. దుర్గామాతపై భక్తి





ఉండేవాళ్ళు ఇక్కడకు రావాలి. వచ్చేవారిలో భక్తి భావం ఉంటే సార్థకత ఉంటుంది. నిన్నటివరకు అమ్మవారి దర్శనానికి 5,85,651 మంది భక్తులు దర్శనానికి వచ్చారు. మూలా నక్షత్రం రోజు అయిన ఈరోజు మధ్యాహ్నం ఒంటిగంటకు 67,936 మంది అమ్మవారిని దర్శించుకున్నారు. నిన్నటి వరకు రూ. 500 టికెట్ ద్వారా 28,470 మంది, రూ. 300 టికెట్ ద్వారా 13,029 మంది, రూ. 100 టికెట్ ద్వారా 29,613 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. 6,96,396 లడ్డు ప్రసాదం అందించడం జరిగింది. లక్షా ఏడువేల మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది. 8,76,100 మంచినీటి బాటిల్లను భక్తులకు అందించాం. 12 లక్షల 55 వేల మంచినీటి ప్యాకెట్లు అందించాం. 75 వేల పాల ప్యాకెట్ల పాలను అందించడం జరిగింది. 1,23,000 మందికి మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. ఈసారి ఏర్పాట్లు చాలా బాగున్నాయి. ఇందుకు అందరినీ అభినందిస్తున్నాను. ఒకపక్క దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, అదే విధంగా కమిషనర్ తదితర అధికారులందరూ బాగా పనిచేశారు. స్థానిక శాసన సభ్యులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములయ్యారు. వీఐపీలు కూడా బాగా సహకరించారు. సామాన్య భక్తులకు ఎక్కువ సమయం ఇవ్వాలనే ఉద్దేశంతో అందరూ సహకరించారు. ఈసారి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాం. భక్తుల నుంచి ఎప్పటికప్పుడు ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరుగుతోంది. ప్రతిరోజు సమాచారం తెప్పించుకుంటున్నాం. ఈరోజు ఉదయం నుంచి చాలా కచ్చితమైన ఇన్ఫర్మేషన్ తీసుకోవడం జరిగింది. క్యూలైన్లలో 85 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ అలంకరణపై 92 శాతం, పారిశుధ్యంపై 87 శాతం, తాగునీటి సరఫరాపై దాదాపు 95 శాతం, అన్నప్రసాదంపై 94 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఉభయ దాతల సేవా కార్యక్రమాలకు సంబంధించి 94 శాతం, వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు చేసిన ఏర్పాట్లపై 94 శాతం, కేశఖండన సేవలపై 96 శాతం సంతృప్తి స్థాయిలు నమోదయ్యాయి. ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని విశ్లేషించి భక్తులకు ఏవైనా ఇబ్బందులు ఉంటే వాటిని పరిష్కరిస్తున్నాం. ఈ ఏడాది దుర్గమ్మ తల్లి దయవల్ల వర్షాలు బాగాపడ్డాయి. ఎప్పుడూ లేని విధంగా కృష్ణమ్మ పొంగిపోర్లే పరిస్థితి వచ్చింది. రాబోయే రోజుల్లో కూడా సక్రమమైన వర్షాలు పడాలని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు పోవాలని అమరావతి నిర్మాణంతో పాటు పోలవరం కూడా పూర్తి చేయాలని నదులను అనుసంధానం చేయాలని, పేదరికం లేని సమాజం కోసం అందరూ ఒక లక్ష్యం కోసం ముందుకుపోయి ఎక్కడ పేదరికం ఉంటే నా పేదరికం తొలగించేలా పరిపాలన ఇవ్వాలనేది మా అభిమతం. మనందరిపైన అమ్మవారు ఆశీస్సులు ఉంటాయని కోరుకుంటున్నాను. మూలా నక్షత్రం రోజున ప్రతిఒక్కరికి ఉచితంగా లడ్డు ఇవ్వడం జరుగుతోంది. వీఐపీలు, ఆదాయం కంటే భక్తుల మనోభావాలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో పాలకమండళ్ళు సేవలందిస్తాయి. ఒక దేవాలయంలోగానీ, ప్రార్థనాలయాల్లో గానీ భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకునే విధంగా విధానాలు ఉంటాయి. అక్కడ ఉన్న సంప్రదాయాలను పాటిస్తాం. చట్టాలను గౌరవిస్తాం. ఇది ఒక ఆనవాయితీగా తీసుకెళ్లి మళ్ళీ ప్రతి ఆలయానికి పూర్వ వైభవం వైభవం వచ్చే విధంగా కార్యక్రమాలు చేపడతాం. ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన వారిలో రాష్ట్ర మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్, శాసనసభ్యులు సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ డా. జి. సృజన, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, ఆలయ ఈవో కెఎస్ రామారావు, తదితరులు ఉన్నారు.

### కొత్తపేట గ్రామంలో

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

**విగ్రహ ప్రతిష్టాపనకు హాజరైన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**





**హొళగుంద అక్టోబర్ 09 సూర్య న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా వాల్మీకి విగ్రహాన్ని ఆ గ్రామ వాల్మీకి సంఘ నాయకులు ఏర్పాటు చేశారు. ఈ విగ్రహ ఏర్పాటు కోసం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అలాగే దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. వారికి గ్రామస్తులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆహ్వానం పలికారు. అనంతరం గ్రామ వాల్మీకి నాయకులు వీరనాగప్ప, మండల నాయకులు ఎల్లార్తి మల్లికార్జున తదితరులు వారిని సన్మానించారు. అంతకన్నా ముందు గ్రామ మహిళలు కళశాలతో ఊరేగింపుగా వచ్చి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కోసం ప్రత్యేక పూజలు, హెూమాలు, జరిపి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానుద్దేశించి గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ వాల్మీకి ఒక ఋషి గా ఉండి రామాయణాన్ని రచించి సమస్త ప్రజానీకానికి సన్మార్గాన్ని చూపిన మహాత్ముడని అన్నారు. అలాంటి మహాత్ములు చూపిన మార్గంలో అందరూ నడిచి సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ ముందుండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హాలోహర్వి జడ్పిటిసి లింగప్ప, సీనియర్ నాయకులు భీమప్ప చౌదరి, లక్ష్మన్న, కల్లుబావి రాజు, మరియు గ్రామ ప్రజలు వాల్మీకి సోదరులు తదితరులు పాల్గొన్నారు.

### ఎలుకల నివారణపై

## రైతులకు అవగాహన

**మహానంది అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలో ని నందిపల్లె గ్రామంలో వరి పంటలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో దుబ్బు దశ నుండి గింజలు ఏర్పడే దశ వరకు ఎలుకలు ఎక్కువగా ఆశించి నష్టాన్ని కలుగజేస్తాయని, ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందని తెలిపారు.ఖరీఫ్ లో ఎలుకల ఉధృతి



ఎక్కువ ఉంటుందని, రైతులు పొలాలు ఖాళీగా ఉన్నప్పటినుండే ఎలుకలు నివారణ పై దృష్టి పెట్టాలని, రైతులంతా కలిసి సామూహిక యాజమాన్య పద్ధతులు పాటించుట ద్వారా ఎలుకలను సమూలంగా నివారించుకోవచ్చునని తెలియజేశారు. రైతులకు బ్రోమోడైయోలిన్ అనే ఎలుకల మందును 100 శాతం రాయితీ పై ఉచితంగా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా బ్రోమోడైయోలిన్ 20 గ్రాముల ఎలుకల మందును నూకలు–960 గ్రాములు, వంట నూనె –20 గ్రాములతో బాగా కలిపి 1 కిలో విషపు ఎరను తయారు చేయటం జరిగిందన్నారు.ఎలుకల విషపు ఎర్రను బొర్రెలలో పెట్టేముందు తయారు చేసుకున్న మందును, 10 గ్రాముల ఒక పేపరు నందు ఉంచి ఒక్కొక్క బొర్రెలో ఉంచి బొర్రె లను పూడ్చాలన్నారు. బ్రోమోడైయోలిన్ ఎలుకల మందు అత్యంత విషపూరితం కావున రైతులందరూ, విషపు ఎరను తయారు చేసేటప్పుడు ముఖానికి మాస్క్,చేతులకి గ్లౌజులు ధరించాలని రైతులకు అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీకాంత్, చంద్రశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ ఇక్బాల్ కి ఘనంగా సన్మానం

**దువ్వూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** సద్భావన సేవా సంఘం సంస్థ ఆధ్వర్యంలో జిన్నా రోడ్డు లోని ఎంపీజే కార్యాలయంలో దువ్వూరు నూతన తహసిల్దారుగా నియమితులైన ఎండి , ఇక్బాల్ ని ఘనంగా సన్మానించిన సంస్థ సభ్యులు గౌరవ అధ్యక్షులు పుల్లారెడ్డి, అధ్యక్షులు అల్లా బకాష్, సెక్రటరీ లక్ష్మిరెడ్డి,ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం,మన ప్రజా సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి అయూబ్ ఖాన్, కింగ్ బాష శాలువాతో సన్మానించారు. అనంతరం సన్మాన సభ కార్యక్రమం లో ఇక్బాల్ మాట్లాడుతూ 1989లో నుంచి రెవెన్యూ డిపార్ట్మెంట్లో ఎంతో నమ్మకంతో పనిచేస్తూ ప్రజల మన్ననలు పొంది అంచల అంచెలుగా ఎదుగుతూ వచ్చిన నాకు ఈరోజు ప్రభుత్వం దువ్వూరు తాహసిల్దారుగా నియమించడం జరిగింది. పదవులు హెూదాలు వస్తూ ఉంటాయి కానీ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తీరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా రంగము




అలవర్చుకున్నప్పుడే జీవితం సాఫల్యం అవుతుందని అన్నారు. ముఖ్యంగా యువత మంచి చదువులు చదివి మంచి ఉద్యోగస్తులై ప్రజలకు సేవ చేయాలని ఆయన కోరారు కానీ ఈమధ్య యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు మెజార్టీ శాతం బానిసలు అవుతున్నారు కావున యువత ఫీచర్ ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. మరియు తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా ఉంచి వారిని సరిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. ఈ సన్మాన సభ కార్యక్రమం ఏర్పాటు చేసిన సద్భావన సేవా సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు టప్పా మహబూబ్ షరీఫ్, చంద్రశేఖర్, సయ్యద్,ఇస్మాయిల్, సత్తార్,రహమతుల్లా, జీహ్ అధ్యక్షులు షఫీ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మంత్రి,ఎంపీ ఆదేశాలతో గుంతల రోడ్లకు
# మరమ్మత్తు పనులు

**గోరంట్ల అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండలం లోని పాలసముద్రం గ్రామంలో గల హిందూపురం- పాలసముద్రం క్రాస్ ప్రధాన రోడ్డు మరమ్మతులు చేయించాలని రాష్ట్ర




బిసి సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ మరియు హిందూపురం పార్లమెంటు ఎంపీ బి.కె.పార్థసారథి ఆదేశాల మేరకు రోడ్డు తాత్కాలిక మరమ్మతులను మట్టి వేయించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బెల్లాల చెరువు చంద్ర (రాష్ట్ర వాల్మీకి బోయ సాధికారత సమితి స్టేట్ మెంబర్ ) బి.ఏ. మనోహర్ (క్లస్టర్ ఇంచార్జ్ ) మండల ఉపాధ్యక్షుడు మూర్తి,గంగాధర్ (స్టోర్ డీలర్)అంజినప్ప,ఉదయ్,మల్లికార్జున,జయచంద్ర రెడ్డి , ఇర్షాద్ (స్టోర్ డీలర్) పుర్రె ఆదినారాయణ తదితరులు పాల్గొని ఈ రోడ్డు ఆర్ అండ్ బీ పరిధిలో లేనందున తాత్కాలిక మరమ్మతులు చేయాలని ఆదేశించడంతో మరమ్మతులు చేశారు.

## దేవి చౌక్ కనకదుర్గమ్మ వారి ఉత్సవాలకు
# తరలి రావాలి

### రాజమహేంద్రవరం జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ని ఆహ్వానించిన రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు


**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 09సూర్య న్యూస్:** సిరులు కురిపించే చల్లని తల్లిగా, కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన గోకవరం గ్రామంలోని దేవి చౌక్ వద్ద వెలసిన



శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద ఎంతో అంగరంగ, వైభవంగా నిర్వహిస్తున్న దేవీ నవరాత్రి మహోత్సవాలకు హాజరయ్యి, ఉత్సవ రథం కార్యక్రమంలో పాల్గొన్నాలని, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ పి. నరసింహ కిషోర్ న్ని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గోకవరం దేవి చౌక్ అమ్మవారు ఎంతో మహిమ గల వారని, ఈ ఏడాది అమ్మవారి ఉత్సవాలు రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందేలా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నామని, ఈ ఉత్సవ కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొనాలని కోరారు. స్పందించిన ఎస్పీ నరసింహ కిషోర్ ఉత్సవాలకు హాజరవుతానని అన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ. దేవి చౌక్ సేవకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన





**మహబూబాబాద్ అక్టోబర్ 09 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో రామచంద్రాపురం విద్యుత్ సబ్ స్టేషన్ కోసం గతంలో అధికారులు స్థల పరిశీలన చేశారు,సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు అ స్థలం అణువుగా లేదని విద్యుత్ అదికారి ఎస్ఈ నరేష్ రెవిన్యూ అధికారులకు తెలిపారు. దీనితో బుధవారం రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డేవిడ్ రామచంద్రాపురం రెవిన్యూ పరిదిలో సర్వే నెంబరు 60/1 లో 33/11 కేవి సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన చేసినట్లు తహశీల్దార్ విజయ తెలిపారు..ఈ కార్యక్రమంలో సొసైటి ఛైర్మన్ మధూకర్ రెడ్డి,సర్వేయర్ శివయ్య,ఏఇ సుమన్,గణేష్,మంగిలాల్,కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి ని కలిసిన కౌన్సిలర్ శివ



**హిందూపురం అక్టోబర్ 09సూర్య న్యూస్** విజయవా డలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాల యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన N.A.శివ మాట్లాడుతూ ప్రస్తుతం హిందూపురంలో జరుగుతా ఉన్నటువంటి రాజకీయ పరిస్థితులను వివరించడం జరిగింది.

## దేవీ నవరాత్రుల సందర్భంగా సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన
# శ్రీ భువన గాయత్రి మాత

**వెల్దుర్తి అక్టోబర్ 09సూర్య న్యూస్** మండల కేంద్రమైన వెల్దుర్తి సమీపంలో నేషనల్ హైవే 44 పై వెలసిన భువన గాయత్రి శక్తి పీఠం ఆలయంలో దేవి శరవన్నవరాత్రులలో



భాగంగా ఏడవ రోజు శ్రీ సరస్వతీ దేవి గా భువనగాయత్రి అమ్మవారిని అలంకరించి భువన గాయత్రి పీఠాధిపతి బాలకృష్ణ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు , కుంకుమ అర్చనలు,భువన గాయత్రి యజ్ఞం నిర్వహించారు.భువన గాయత్రి మాత దర్శనానికి వచ్చిన భక్తులకు సభ్యులు ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు జూలకంటి రఘునాథ్ రెడ్డి, లక్ష్మీ సరోజ, జగదీష్, రమణాచారి,హరి సింహా నాయుడు, రమణాచలం, హరినాథ్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఈక్రాప్ బుకింగ్ రికార్డులు దానికి చేసిన జాయింట్ కలెక్టర్

**గోరంట్ల అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండల పరిధిలోని పలు పంచాయతీలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ బుధవారం ఈ క్రాప్ బుకింగ్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేశారు.మండల పరిధిలోని పాలసముద్రం, మల్లాపల్లి, గోరంట్ల, పులేరు, మలసముద్రం, గౌనివారిపల్లి గ్రామ పంచాయతీలలో జాయింట్ కలెక్టర్ మరియు వ్యవసాయ సంచాలకులు జి.యం అల్తాఫ్ అలీ ఖాన్ తో కలసి కొందరు రైతుల పంట పొలాలను సందర్శించి పంట పల సాయాన్ని అంచనాలు వేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పంటల బీమా సదుపాయం పొందేందుకు ఈ-క్రాప్ నమోదు తప్పని సరి అని,పంట నమోదు చేసుకున్న రైతులు మాత్ర మే బీమా సదుపాయం పొందుతారని,అయితే ఖ రీఫ్ బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుందని, ప్రకృతి వైపరీత్యాలలో మొదటిగా



నష్టపోయేది రైతులే అని,వర్షాలు, వరదలు, ఎండలు, వివిధ వాతావరణ పరిస్థితులతో అన్నదాతకు ఆరుగాలం కష్టమేనని,. అయితే రైతన్నల నష్టాన్ని భర్తీ చేసేందుకు ప్రభుత్వాలు బీమా పథకాలను అమలు చేస్తున్నాయని,కేంద్ర ప్రభుత్వం పీఎం ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేస్తుండగా, వివిధ రాష్ట్రాలు ఈ పథకానికే సొంత పేర్లు పెట్టుకుని అమలు చేస్తున్నాయని,ఈ పథకంలో రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఖరీఫ్,రబీ పంటల కోసం, వార్షిక వాణిజ్య పంటల కోసం కొంత శాతం రైతులు చెల్లించాలని,అయితే రైతులపై భారం పడకుండా ఈ ప్రీమియంలను రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తుంటాయని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ మారుతి,ఏఈఓ, వీఆర్వోలు, ఆర్ బి కే సిబ్బంది,మరియు రైతులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**బుక్కరాయసముద్రం అక్టోబర్ 09 సూర్య న్యూస్** మండలంలో శరన్నవరాత్రి సందర్భంగా సచివాలయం దగ్గర వెలసిన పెద్దమ్మ తల్లి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని సచివాలమయం వద్ద పెద్దమ్మ తల్లి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఆలయంలో దీపాలు పెట్టి పూజలు నిర్వహించారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

**పత్తికొండ అక్టోబర్ 09సూర్య న్యూస్** పత్తికొండ పట్టణ సమీపాన జగనన్న కాలిని దగ్గర బైపాస్ రోడ్ లొ లారీ బైక్ ఢీకొని యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి





వెళితే ఆలూరు మండలం పెద్ద హొూతూరు గ్రామానికి చెందిన నాపరాల గోవిందు కుమారుడు నాప రాళ్ల సాయి( 22)బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.గత 15 రోజుల క్రితం తల్లిదండ్రులను చూడడానికి పెద్ద హొూతూరు గ్రామానికి వచ్చి తల్లిదండ్రులతో స్నేహితులతో సరదాగా గడిపి బుధవారం ఉదయం ఉద్యోగం రీత్యా బెంగళూరుకు వెళుతున్నానని తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరాడు. పత్తికొండ పట్టణ చివరన రాతన సమీపంలో ఉన్న జగనన్న కాలనీ దగ్గర ఎదురుగా వస్తున్న లారీని ఢీకొని మృతుడు నాపరాల సాయి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మృతుడు తల్లిదండ్రులకు ఒకే ఒక్కడు ఉండడంతో తల్లిదండ్రుల మానసిక క్షోభను చూసి సంఘటన స్థలానికి వచ్చిన వారంతా కళ్ళు చెమ్మగిల్లాయి.

## రాజమండ్రి ఆనం కళాకేంద్రంలో
## స్వర్ణాంధ్ర @2047 లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్







**రాజమహేంద్రవరం సిటీ అక్టోబర్ 09 సూర్య న్యూస్:** ఆనం కళాకేంద్రంలో స్వర్ణాంధ్ర ఏ 2047 లో భాగంగా జిల్లా విజన్ ప్లాన్రూ పొందించడానికి ప్రజలు, యువత, మేధావుల నుంచి సలహాలు సూచనలు అందుకోవడానికి నిర్వహించిన కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ తో కలిసి పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ , రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఈ కార్యక్రమంలో బత్తుల బల రామకృష్ణ మాట్లాడుతూ రాజానగరం నియోజకవర్గంలో జీడి మామిడి రైతులు అధికంగా ఉన్నారని వారి దగ్గర నుండి జీడి మామిడి సేకరించి దాని నుండి వచ్చే జీడిపప్పును పేకింగ్ చేసి ఇతర దేశాలకు అలాగే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేలా తగిన ప్రణాళికలు రూపొందించాలని దీని ద్వారా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందడమే కాకుండా మన దేశీయ ఉత్పత్తులు మరింత మందికి చేరువవుతాయని ఈ సందర్భంగా తెలియజేసారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయం సభ్యత్వం పెంచాలి

**బుక్కరాయసముద్రం అక్టోబరు 09 సూర్య న్యూస్** మండలంలో గ్రంథాల సభ్యత్వం పెంచాలని జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి రమ పేర్కొన్నారు. గురువారం, మండల కేంద్రంలో లైబ్రరీను పరిశీలించారు. ముందుగా లైబ్రరీలో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రమ



మాట్లాడుతున్న గ్రంథాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. సభ్యత్వాలు పెంచాలన్నారు. సెస్సు కట్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల అధికారిని విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక కోటి 63 లక్షల నిధులతో పనులు

**రుద్రవరం అక్టోబర్ 09 సూర్య న్యూస్** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలో ఒక కోటి 63 లక్షల 80 వేల రూపాయల నిధులతో పనులను చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె వివరాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈనెల 14 నుండి 18 వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా మ ండలంలోని ఆయా పంచాయతీలకు,మజార గ్రామాలకు అవసరమైన పనులను చేపట్టేందుకు మొదటి దశలో భాగంగా ఒక కోటి 63 లక్షల 80 వేల రూపాయలు మంజూరు కావడం జరిగిందన్నారు.ఈనెల 14 నుండి చేపట్టే పల్లె పండుగను ఘనంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు అధికారులు , ప్రజలు పాలు పంచుకోవాలని ఆమె తెలిపారు.

## నూతన మద్యం షాపుల టెండర్లకు
# రెండు రోజులు గడువు పెంపు

ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి


**రుద్రవరం అక్టోబర్ 09 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం షాపుల టెండర్లకు దరఖాస్తులు చేసుకోవడానికి మరో రెండు రోజులు గడువు పెంచడం జరిగిందని ఎక్సైజ్



శాఖ సిఐ కృష్ణమూర్తి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పరిధిలో 19 నూతన మద్యం షాపుల ఏర్పాటుకు అనుమతులు వచ్చాయన్నారు. నూతన మద్యం షాపుల టెండర్లకు గాను బుధవారం సాయంత్రానికి 219 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. నూతన మద్యం షాపుల టెండర్లకై రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు రోజులు ఈనెల 11వ తేదీ సాయంత్రం ఏడు గంటల వరకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. లాటరీ ద్వారా ఎంపికైన వారు ఈనెల 16 నుండి మద్యం షాపులను నడుపుకోవచ్చు అని ఆయన తెలిపారు. ఈయన వెంట ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసులు, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ నాగేంద్ర, ఏ ఎస్ ఐ భూపాల్ రెడ్డి లు ఉన్నారు.

## హిందూపురం తహసీల్దార్ ను కలిసిన ఎడిటర్లు

**హిందూపురం అక్టోబర్ 09సూర్య న్యూస్** స్థానిక తహసీల్దార్ జి వెంకటేష్ ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసారు.నూతన కార్యాలయ ప్రారంభోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన భారత్ రిపోర్టర్ ఎడిటర్ కొట్లపల్లి బాబా, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ రామ చంద్రా నాయక్, నేషనల్ న్యూస్ ఎడిటర్ మకాన్దార్ ఇమ్రాన్ అలీ ఖాన్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ కార్యాలయం లొ అవినీతి అక్రమాలకు తావు లేకుండా పనులు నిర్వహించలని వారు తెలిపారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలను పొందేలా సేవలందిద్దాం -క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివ కుమార్

### మండల అభివృద్ధికి మహర్దశను కల్పిద్దాం....ఎంపీడీవో గిడ్డయ్యను సన్మానించిన కూటమి శ్రేణులు

**చిన్నగొట్టిగల్లు అక్టోబర్ 09సూర్యన్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అండదండలతో ప్రజల మన్ననలను పొందేలా సేవలు అందిద్దామని తెలుగుదేశం పార్టీ చిన్నగొట్టిగల్లు మండల క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ అన్నారు.బుధవారం క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో గిడ్డయ్యకు శాలువాలను కప్పి,పుష్ప గుచ్చాలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జ్ కొట్టే శివకుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందని ద్రాక్ష పళ్ళు గానే మిగిలాయన్నారు. 30 సంవత్సరాలుగా చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభివృద్ధి, సంక్షేమ స్థితిగతులు దయనీయంగానే ఉండేదన్నారు. కానీ ఇప్పుడు చంద్రగిరి చరిత్రను తిరగరాసేలా విజయాన్ని సొంతం చేసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో చిన్నగొట్టిగల్లు మండల అభివృద్ధికి మహర్దశని కల్పించేలా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అందుకోసం



ప్రణాళికలను సిద్ధం చేయాలని కోరారు. వైస్ ఎంపీపీ సునీత దామోదరం మాట్లాడుతూ అర్హతను ప్రామాణికంగా తీసుకొని పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను ప్రజలకు అమలు చేయాలని కోరారు. పల్లె సీమలు అభివృద్ధి చెందేలా మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఎంపీడీవో గిడ్డయ్య మాట్లాడుతూ అందరి సహకారంతో మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ లోకనాథ వెంకీ కాకి రమణ ఆనంద్ కిషోర్ కుమార్ నాగ చంగమ నాయుడు రామకృష్ణారెడ్డి పంచాయతీ సెక్రెటరీ మదనమోహన్రాజు సురేష్ నాయుడు రఫీ నాగిరెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అండర్ 14 జిల్లా క్రికెట్ జట్టుకు ఎంపిక అయిన

# కదిరి క్రీడాకారులు

**కదిరి, అక్టోబర్ 09సూర్య న్యూస్** ఆంధ్ర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నేటి నుండి గుంటూరు నందు ప్రారంభం కానున్న అంతర జిల్లాల అండర్ 14 క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న ఉమ్మడి జిల్లాల అనంతపురం జట్టుకు కదిరి క్రీడాకారులు రోహిత్, భువన్ లు ఎంపిక అయ్యారు అని కోచ్ నజీర్ తెలిపారు.జిల్లా క్రికెట్ సంఘం నిర్వహించిన ఎంపిక పోటీలలో భువన్ వరుస అర్ధ శతకాలు, రోహిత్ ( 44,71 & 41) నిలకడగా రాణించి ఎంపికయ్యారు.భువన్ సాధన ఉన్నత పాఠశాల, రోహిత్ వాల్మీకి ఉన్నత పాఠశాల విద్యార్థులు. వీరి ఎంపిక పట్ల కదిరి మండలం క్రికెట్ సంఘం అధ్యక్షులు & ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ పవన్ కుమార్ రెడ్డి,హరి ప్రసాద్ రెడ్డి,సభ్యులు,ఆర్డీటీ రీజినల్ డైరెక్టర్ శాంతమ్మ మరియు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తూ,పోటీలలో విశేష ప్రతిభ కనబరచాలని ఆశీస్సులు అందచేశారు.



## పని ప్రదేశంలోనే ఉపాధిహామీ కూలీ మృతి



**నంబులపూల కుంట, అక్టోబర్ 09సూర్య న్యూస్** ఉపాధిహామీ పనికి వెళ్లిన ఒక మహిళా కూలీ తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఘటన మండల పరిధిలోని గౌకనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే గౌకనపల్లి గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ బీ బుధవారం ఉదయం తోటి కూలీలతో కలిసి ఉపాధిహామీ పనికి వెళ్ళింది.పని చేస్తూ హఠాత్తుగా అక్కడే కూలబడిపోయింది. అక్కడ వున్న తోటి కూలీలు వైద్యం నిమిత్తం హుటాహుటిన కదిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు.అనంతరం బంధువులు మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.

పుట్టపర్తి నియోజకవర్గం లో ఈ నెల 14 నుంచి 19 వరకు

# పల్లె పండుగ వారోత్సవాలు

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ వారోత్సవాలు**



**పుట్టపర్తి, అక్టోబర్ 09సూర్య న్యూస్** సమగ్ర గ్రామీణ అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 14 నుంచి 19 వరకు పుట్టపర్తి నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం లో రూ.20 కోట్లతో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్లు,డ్రైనేజీ , కల్వర్టు నిర్మాణ పనులకు భూమి పూజ చేయనున్నారు. ఎమ్మెల్యేతో పాటు పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు.ఈ అభివృద్ధి పనులను ఉపాధి హామీ పథకం కింద ఈ ఏడాదికి నియోజకవర్గంలో మంజూరైన 20 కోట్ల నిధులతో ఈ పనులు ఆయా పంచాయతీల్లో చేపట్టనున్నారు. ముందుగా కొత్తచెరువు మండలంలో ఈనెల 14న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు కొత్తచెరువు పంచాయతీలో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి భూమి పూజ చేస్తారు . అదే రోజున మండలంలోని లోచర్ల పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. ఈ నెల14న కొత్త చెరువు మండలంలోని పంచాయతీలు కొత్త చెరువు, లోచర్ల 15 న పుట్టపర్తి మండలం కప్పల బండ ,జగరాజుపల్లి, వెంకటగారిపల్లి, పెడబల్లి పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారు. 16న బుక్క పట్నం మండలం బుక్కపట్నం బుచ్చయ్య గారి పల్లి, సిద్దరాంపురం 17 న నల్లమాడ మండలం నల్లమాడ పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు. 18 న ఓడి చెరువు మండలం ఓడి చెరువు ,సున్నంపల్లి పంచాయతీల్లో 19న ,ఆమడగూరు మండలం ఆమడగూరు గుండువారిపల్లి పంచాయతీల్లో ఎమ్మెల్యే చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో జరిగే అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చే భూమి పూజ కార్యక్రమానికి పైన ప్రకటించిన తేదీల్లో హాజరవుతారు. ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని కోరారు.ఆయా మండలాల,అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,స్థానిక టిడిపి,జనసేన,బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు హాజరు కాగలరని కోరారు.

## ప్రొఫెసర్ జి.వి రమణకు

# దసరా పురస్కారం

**అభినందించిన నల్లాని రాజేశ్వరి**

**అనంతపురము అక్టోబర్ 09సూర్య న్యూస్** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జివి రమణకు దసరా పురస్కారం లభించింది.




అవని వారధి ఛారిటబుల్ ట్రస్ట్, హైదరాబాద్ వారు సమాజ సేవ చేస్తున్న వారికి దసరా పురస్కారాన్ని ప్రతి ఏటా అందిస్తారు. వివిధ రంగాల్లో చేస్తున్న సేవలకు గాను ఎస్కేయూ ప్రొఫెసర్ జి.వి రమణను ఈ పురస్కారానికి ఎంపిక చేసి అందించారు.కాగా దసరా పురస్కారం అందుకున్న ప్రొఫెసర్ ను ప్రముఖ కాలమిస్ట్,సామాజికవేత్త, ఎన్.ఆర్.ఐ.ఫౌండేషన్ ఛైర్ పర్సన్ నల్లాని రాజేశ్వరి ప్రత్యేకంగా అభినందించారు. ఉన్నతవిద్య,సాహిత్య, సాంస్కృతిక,సామాజిక సేవారంగాల్లో ప్రొ.రమణ స్ఫూర్తిదాయకమైన సేవలందిస్తున్నారని నల్లాని ప్రశంసించారు.

## అమ్మవారిని దర్శించుకున్న మంత్రివర్యులు

# ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫయాజ్

**నంద్యాల అక్టోబర్ 09సూర్య న్యూస్** స్థానిక 8వ వార్డు ఉప్పరపేట నందు టిడిపి 8 వ వార్డు ఇంచార్జ్ ఉప్పరి సురేష్ కుమార్ , ఉప్పరి సుబ్రహ్మణ్యం (సుబ్రి) ఆహ్వానం మేరకు ఉప్పరి పేట నందు ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ,ఎన్ఎండి ఫయాజ్ లు దర్శించుకున్నారు.విజయ దశమి సందర్భంగా టిడిపి నాయకులు ,కార్యకర్తలు , అభిమానులతో కలిసి వెళ్లి మంత్రి ఫరూక్ ప్రత్యేక పూజలు చేశారు.పూజారులు మరియు 8 వ వార్డు టిడిపి నాయకులు ప్రజలు మంత్రి ఫరూక్ కి ఫయాజ్ కు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలు అందరినీ దుర్గమ్మ చల్లగా చూడాలని పూజలు చేశామన్నారు.భక్తులు నవరాత్రులు ఎంతో నిష్ఠతో పూజలు చేస్తారన్నారు .అందరినీ దుర్గమ్మ కరుణించాలని అన్నారు.నాడు తెలుగు దేశం ప్రభుత్వం హాయంలో నంద్యాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.అలాగే మళ్లీ ఇప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆ అమ్మవారి దయతో అభివృద్ధి





పనులను కొనసాగించేలా చేయాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.దసరా రోజు చేపట్టిన ప్రతి కార్యక్రమం విజయవంతం అవుతుందని మంత్రి ఫరూక్ తెలియజేశారు.అలాగే నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యులు మంత్రి ఫరూక్ ని, ఫయాజ్ ని ఘనంగా సన్మానించుకున్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రారావు , గిరీష్ , సునీల్ , అనుపూరి ఈశ్వరయ్య , ప్రభాకర్ రెడ్డి , పోతులూరు మహేంద్ర,చలం బాబు , ఆంజనేయులు గౌడ్, దుర్గ గౌడ్ , సుభాని , ఉదయ్ మరియు 1 టౌన్ సిఐ.సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష కార్యవర్గానికి

## శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్



**చిలకలూరిపేట అక్టోబర్ 09సూర్య న్యూస్** ఆర్.టి.సి. డిపో మేనేజర్ ఎస్.రాంబాబుని బుధవారం నాడు ఎస్.డబ్ల్యు. ఎఫ్. అసోషియేషన్ కు నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్ష,కార్యదర్శిలు వి. యోహాన్, టి. పి.ఆర్. కుమార్, సభ్యులు తో మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా డిపో మేనేజ ర్ ఎస్. రాంబాబు స్పందించి కొత్తగా ఎన్నిక కాబడిన అధ్యక్ష, కార్యదర్శులు అసోసియేషన్ సభ్యులకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఎటువంటి వివాదాలకు, మనస్పర్ధాలకు తావు లేకుండా ఒకరి ఒకరినొకరు కోఆర్డినేషన్ చేసు కుంటూ ముందుకు పోదామన్నారు. డిపో అభి వృద్ధిలో జిల్లాలోనే ముందంజలో ఉండేందు కు అందరం కలిసి కట్టుగా కృషి చేద్దాం అన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ ఎస్.రాంబా బు అసోషియేషన్ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరం ఆయన్ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వ ర్లు, ఎస్.డబ్ల్యు. ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్, ఎస్.డబ్ల్యూ. ఎఫ్. డిపో నాయ కులు పాల్గొన్నారు.

## అమృతానగర్ లో అభివృద్ధి పనులు



**ప్రొద్దుటూరు అక్టోబర్ 09 సూర్య న్యూస్** కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అమృతానగర్ లో నాలుగు వీధు ల్లోని మురికిని తొలగించి రోడ్ల నిర్మాణానికి కొత్తపల్లి సర్పంచ్ శివ చంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. మదూరు రోడ్డులో అడ్డదార్ల నిర్మాణం లేని కారణంగా అమృతా నగర్ లో వర్షం నీరు నిలిచి మురికి నీటి తో నిండి దుర్వాసన తో పాటు విష పురుగులు సైతం పెరుగుతుండడంతో ప్రజా సమస్యల పట్ల స్పందించిన కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వ్యంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి.అమృతా నగర్ వాసులు తమ సమస్యలను పరిష్కరించమని సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డినీ కోరడంతో శివ చంద్రారెడ్డి తక్షణం స్పందించి స్వయంగా పనులను పర్య వెక్షిస్తున్నారు.

## పారదర్శకంగానే దరఖాస్తుల స్వీకరణ



**మహానంది అక్టోబర్ 09 సూర్య న్యూస్** పారదర్శకంగానే మద్యం షాపులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మహానంది పోలీస్ స్టేషన్లో నంద్యాల ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు మద్యం దుకాణాలు నిర్వహణ కోసం దరఖాస్తులను ఆహ్వానించిందని ప్రస్తుతం గడువు పూర్తి అయినా కూడా మరో రెండు రోజులపాటు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు.ఆన్లైన్ లేదా ఆఫ్లైన్లో దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. పారదర్శకంగానే దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఎలాంటి రాజకీయ ఒత్తిడిలు కానీ ఇతర రికమండేషన్లు లేదా ప్రజాప్రతినిధులకు సంబంధించి లెటర్ హెడ్ లు తీసుకొని వచ్చారా...? అని దరఖాస్తుదారులను తాము అడగడం లేదని నిష్పక్షపాతంగా వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించి నమోదు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు మహానంది మండలంలోని మూడు మద్యం దుకాణాలకు 28 దరఖాస్తులు వచ్చాయన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ స్టేషన్ నందు 7 కౌంటర్లు ఏర్పాటు చేశామని ఆళ్లగడ్డ, బనగానపల్లె, నంద్యాల, పాణ్యం, నందికొట్కూరు, డోన్ శ్రీశైలం తదితర నియోజకవర్గాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట మహానంది ఎస్సై రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

రాజమండ్రిలో 95 కోట్లతో మురుగు నీటి శుద్ధి కేంద్రం...

## ఎస్టీపీ నిర్మాణం ఆనందదాయకం

**నేను చేసిన దీక్షకు ఇది ప్రతిఫలం : డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి**

**పేపర్ మిల్లు వ్యర్థ పదార్థాలు కూడా హానికరం పూర్తిగా లేకుండా శుద్ధిచేయాలి**

**రాజమహేంద్రవరం అక్టోబరు 09 సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 54 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 34 కోట్లు, మున్సిపల్ కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ రూ 7 కోట్లు వెచ్చించి ఎస్టీపీ నిర్మాణం చేయడం వలన రాజమహేంద్రవరం నగరం కాలువల నుండి వచ్చే మురుగునీరు శుద్ధి అవుతుందన్నారు. మున్సిపల్ కార్యాలయం అధికారుల వారి ఆహ్వానం మేరకు కొత్తగా నిర్మిస్తున్న 50.6 ఎం ఎల్ డి ఎస్టీపీ ప్లాంట్ నిర్మాణాన్ని బుధవారం ఆయన సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. వాటి గురించి అధికారులను అడిగి తెల్సుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఇ పాండురంగారావు అన్ని విషయాలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ గోదావరి పరిరక్షణ కోసం గతంలో తాను 46 రోజులపాటు చేసిన దీక్ష ఫలిస్తోందన్నారు. అలాగే మరో 5 ఎం ఎల్ డి ప్లాంట్ నిర్మాణానికి పనులు జరుగుతున్నాయని, చాలావరకు ఆ పనులు పూర్తికావస్తున్నాయని తెలిపారు. ఇవన్నీ పూర్తయితే 70 శాతం మేరకు ప్యూర్ వాటర్ లభిస్తుందని అన్నారు. 70 ఎం ఎల్ డి వాటర్ పంప్ చేసి మంచినీరుగా అందిస్తున్నారని అయితే ఇళ్లలో, ఆసుపత్రులనుంచి దాదాపు 50 ఎం ఎల్ డి వ్యర్థమైన నేరుగా వెనక్కి వచ్చేస్తోందని, దీన్ని ఇక్కడ శుద్ధి చేసి, ఆ నీటిని పరిశ్రమలకు, నర్సరీలకు వాడుకోడానికి వీలుగ ఉంటుందని అధికారులు చెబుతున్నారని డాక్టర్ విశ్వేశ్వర రెడ్డి పేర్కొంటూ, ఆ విధంగా ఉపయోగించుకోడానికి ముందుకు రావాలని కోరారు. పేపర్ మిల్లు వ్యర్థపదార్థాలు కూడా నేరుగా గోదావరిలో కలపకుండా ఈ విధంగా శుద్ధి చేసేలా ఎస్టీపీ ప్లాంట్ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. అలాగే కాతేరు ఇసుక ర్యాంపుల దగ్గర టాయ్ లెట్స్ వాటర్ కలిపేయడాన్ని కూడా అరికట్టాలని విశ్వేశ్వర రెడ్డి మునిసిపల్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ. పాండురంగారావుతో తో పాటు ఈ.ఈ మదర్స అలీ, ఏ.ఈ. శ్రీధర్, గోదావరి పరిరక్షణ సమితి సభ్యులు దళిత నాయకులు దారా శేషుకుమార్, సీనియర్ దళిత నాయకులు దాసరి జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.





## సరస్వతి అలంకారంలో దుర్గమ్మ

**ఏడవ రోజు ఉభయం నిర్వహించిన నిమ్మకాయల వెంకటేశ్వర్లు రెడ్డి కుటుంబ సభ్యులు**

**దుత్తలూరు అక్టోబర్ 09సూర్య న్యూస్** మండల కేంద్రమైన దుత్తలూరు మెయిన్ గుంత బజార్ లో ఎస్ఎస్ యూత్, నియోజకవర్గం అధికార ప్రతినిధి చల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం సరస్వతి దేవి అలంకారంలో కనక దుర్గ అమ్మ దర్శనమిచ్చారు. అమ్మవారికి కావలసిన పూజా సామాగ్రిని ఉభయ దాతలు నిమ్మకాయల వెంకటేశ్వర్లు రెడ్డి కుటుంబ సభ్యులు అందజేశారు.ఈ సందర్భంగా పూజారి ప్రత్యేకంగా అమ్మ వారిని అలంకరించారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్లు

**జనసేన పార్టీ తరుపున సన్మానంచిన.అళహరి సుధాకర్**

**కావలి అక్టోబర్ 09 సూర్య న్యూస్** కావలి ప్రభుత్వ హాస్పిటల్ గైనకాలజీ డాక్టర్స్ చేసిన సేవలను వీరు చెసిన అరుదైన శస్త్ర చికిత్సకు జనసేన పార్టీ నాయకులతో, వీరమహిలలతో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు పొబ్బ సాయి, ఆత్మకురి నాగలక్ష్మి ల అధ్వర్యములో కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అళహరి సుధాకర్ వారిని శాలువాతో సత్కరించరు.అనంతరం ఆయన మాట్లాడుతు నేను ఇదే కావలి ప్రభుత్వ వైద్యశాలలో పుట్టానని ఈ హాస్పెటల్ కు ఎన్నో ఏళ్ల నుండి మంచి వైద్యము అందించే వారుగా పేరు ఉన్నదని, ఏదో అరకొర పొరపాట్లు జరిగి ఉండొచ్చు కానీ ప్రభుత్వ వైద్యశాలలలో కావలికి ఒక ప్రత్యేక స్థానము గుర్తింపు ఉన్నాయి అని మరోసారి కావలి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అరుదైన శాస్త్ర చికిత్స నిర్వహించి 22 ఏళ్ల వయసు గల గర్భిణీ రెండవ కాన్పు లో భాగముగా గర్భాశయము నుండి సుమారు300 సెంటీమీటర్ల వ్యాసము గల గడ్డను తొలగించి తల్లి, బిడ్డ ప్రాణాలను డాక్టర్.పద్మావతి అధ్వర్యములో డాక్టర్.వెంకటలక్ష్మి , డాక్టర్.మాధవి లత, అనస్తీషియా డాక్టర్.భార్గవి, నర్సు విజయతో పాటు ఇతర సిబ్బంది కాపాడారు. ఇదే ఆపరేషన్ ప్రవేటు వైద్యశాలలో చేయిస్తే 2లక్షల పైనే ఖర్చు అవుతుంది అని కానీ ఇక్కడ ఉచితంగా నిర్వహించి వారి ప్రాణలను కాపాడిన దేవుళ్లుగా వీరిని గుర్తు పెట్టుకుంటారు అని తెలిపారు. సూపరింటెండెంట్ సపోర్ట్ తో విజయవంతంగా శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ల ఎంతైనా హర్షనీయులు అని కొనియాడారు. అదే సందర్భంగా హాస్పిటల్ నుండి ఇంకా ఎంతో మందికి మంచి చికిత్స సేవలు అందించాలంటే మంచి మనసుతో దాతలు ముందుకు వచ్చి హాస్పటల్ కు కావలసిన వైద్య పరికరాలు తదితర అవసరాలను అందిస్తే ఇంకా మెరుగైనా సేవలు అందించడానికి అవకాశము కల్పించిన వారము అవుతాము అని అన్నారు. ఈ కార్యక్రములో నాయకులు టౌన్ ప్రెడిడెంట్ పొబ్బ సాయి, సుధీర్, సాధు శ్రీధర్, శ్రీను, బాలు వీరమహిళలు కొప్పుల లక్ష్మి, మధురి, యామిని తదితరులు పాల్గొన్నారు.



